ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
16
సోమవారం 28 ఆగస్టు 2017



ఫైల్ ఫొటో

# జీఎస్టీ తూ..చ్..

నిత్యావసరాల ధరలపై కనిపించని ప్రభావం

వ్యాపారాలన్నింటికీ విస్తరిస్తేనే పన్నుల వసూలుకు అవకాశం




16 లో

## సీపీఎస్ రద్దుకు జాతీయస్థాయిలో పోరాటం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్దన్‌రెడ్డి



2 లో

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి

నూతనంగా నిర్మిస్తున్న రంగనాయకసాగర్ కాలువలో చేరిన వర్షపు నీరు





కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న రంగనాయకసాగర్ సొరంగం

# సిద్దిపేటకు గోదారి

జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ, ప్రజాభిప్రాయ సేకరణ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నాలుగు కీలకమైన రిజర్వాయర్లను జిల్లాలో నిర్మించ తలపెట్టడం, ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఈ జిల్లా వాసులు కావడం, భూసేకరణలో కొన్ని సమస్యలు రావడంతో ప్రజాభిప్రాయ సేకరణపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో 106 మంది తమ అభిప్రాయాలను వెల్లడించడం, ఇందులో ప్రాజెక్టులకు మెజార్టీ ప్రజల మద్దతు ఉండడంతో ప్రభుత్వ, అధికార వర్గాల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

- ఒక్కొక్క అడుగు ముందుకు
- ప్రజల్లో చర్చకు తెరతీసిన అభిప్రాయసేకరణ

- పర్యావరణానికి నాలుగు రిజర్వాయర్లూ అనుకూలం
- నిర్మాణంలో అనంతగిరి, రంగనాయకసాగర్
- టెండర్ల దశలో మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్
- 106 మంది అభిప్రాయాలపై ప్రభుత్వ, అధికార వర్గాల్లో హర్షం
- ప్రభుత్వానికి నివేదిక అందించిన కలెక్టర్ వెంకట్రామారెడ్డి

2

## 'బైరాన్‌పల్లి' చరిత్రను ముందుతరాలకు అందిస్తాం

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

2 లో

అమరవీరుల స్థూపం వద్ద మౌనం పాటిస్తున్న ఎమ్మెల్యే 'ముత్తిరెడ్డి' మాజీ ఎమ్మెల్సీ, నాయకులు



ప్రమాదానికి గురైన కారు



## ఆగిన లారీని ఢీకొన్న కారు

- ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

3



ప్రసంగిస్తున్న పీసీసీ కార్యదర్శి డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి

## అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న సీఎం

- పీసీసీ కార్యదర్శి, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్‌రెడ్డి

**రాయపోల్:** సీఎం కేసీఆర్ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఇలాంటి జిమ్మిక్కు రాజకీయాలు ప్రజలు సహించరని పీసీసీ కార్యదర్శి, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయపోల్‌లో నిర్వహించిన 'కాంగ్రెస్ యువగర్జన సదస్సు'లో ఆయన మాట్లాడారు. అంతకన్నా ముందుగా దౌల్తాబాద్‌లో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. రాయపోల్ వరకు కార్యకర్తలు పెద్దఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించారు. ప్రవీణ్‌ముదిరాజ్, పరశురాములు, భాస్కర్, ప్రవీణ్, ప్రశాంత్, ఎల్లం, స్వామి, శివారెడ్డితో పాటు పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. రాయపోల్, దౌల్తాబాద్, మిరుదొడ్డి, చేగుంట, నార్సింగ్ మండలాలకు సుకేందర్‌రెడ్డి, స్వామి, భూపాల్‌రెడ్డి, శ్రీకాంత్, మహేశ్‌ను యువజన కాంగ్రెస్ కన్వీనర్లుగా నియమిస్తూ నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. తెలంగాణ వచ్చాక ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో లెక్క చెప్పాలన్నారు. దుబ్బాక నుంచే కేసీఆర్ పాలనకు తిరుగుబాటు మొదలవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షుడు రాజిరెడ్డి, దశరథరెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్, నాయకులు మల్లారెడ్డి, దార సత్యనారాయణ, భూపతిరావు, వెంకటయ్య, జగపతిరెడ్డి, అశోక్‌రెడ్డి, ఆది బాలకృష్ణ, మల్లేశం, కిష్టారెడ్డి, మాధవరెడ్డి, పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

## సీపీఎస్ రద్దుకు జాతీయస్థాయిలో పోరాటం

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్దన్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్ :** కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయడానికి జాతీయ స్థాయిలో పోరాటం చేస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట కొండ భూదేవి గార్డెన్‌లో పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ పీఆర్‌టీయూ ఉపాధ్యాయులు సమస్యల కోసం ఏర్పడిందని ఎన్నో సమస్యలను సాధించిన ఘనత ఉందన్నారు. సీపీఎస్ విధానాన్ని కూడా రద్దు చేయించే బాధ్యత పీఆర్‌టీయూదేనని ఉపాధ్యాయులు ఎలాంటి నిరాశకు గురికావద్దన్నారు. సెప్టెంబర్ 1న సెలవులు పెట్టి నిరసన తెలియజేయవచ్చని పిలుపునిచ్చారు. మండల కేంద్రాల్లో నల్లబాడ్జీలు ధరించి నిరసన తెలపాలన్నారు. పండిత్, పీఇటీల అప్‌గ్రేడేషన్ జరిగింది. కాని అమలుకాకపోవడానికి కారణం సర్వీస్ రూల్స్ అని అవి వచ్చిన తర్వాత అమల్లోకి వస్తాయన్నారు. ఉద్యోగుల హెల్త్‌కార్డులను కేంద్ర ప్రభుత్వ తరహాలో జారీ చేశారని, ప్రతి జిల్లాలో ఒక వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఎలాంటి నిబంధనలూ లేకుండా చికిత్సలు చేసే విధానం త్వరలో అమల్లోకి వస్తుందన్నారు. లక్ష ఉద్యోగాలు భర్తీ చేసిన తర్వాత ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయసు 60 సంవత్సరాలకు పొడిగించే అవకాశాలున్నాయన్నారు. అనంతరం పీఆర్‌టీయూ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. దీర్ఘకాలంగాపెండింగ్‌లో ఉన్న సర్వీస్‌రూల్స్ సాధించామని వాటికి త్వరలోనే మోక్షం లభించనుందన్నారు. కొత్త పీఆర్‌సీ జూలై 2017 నుండి అమలయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అక్టోబర్, నవంబర్‌లో ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీలు జరిగేలా చూస్తామన్నారు. సమావేశంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి , నాయకులు కూర రఘోత్తంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, రాంరెడ్డి, నీలం శ్రీనివాస్, భగవాన్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి , పురుమాండ్ల రవీందర్‌రెడ్డి, ఆస లక్ష్మణ్ , సురెందర్ రెడ్డి, భూపతిరెడ్డి, బి.విజయ, శ్రీదేవి, హనుమారెడ్డి పాల్గొన్నారు.

# సిద్దిపేటకు గోదారి

- ఒక్కొక్క అడుగు ముందుకూ..
- ప్రజల్లో చర్చకు తెరతీసిన అభిప్రాయ సేకరణ
- పర్యావరణానికి నాలుగు రిజర్వాయర్లు అనుకూలం
- నిర్మాణంలో అనంతగిరి, రంగనాయకసాగర్
- టెండర్ల దశలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్
- 106 మంది అభిప్రాయాలపై ప్రభుత్వ, అధికార వర్గాల్లో హర్షం
- ప్రభుత్వానికి నివేదిక అందించిన కలెక్టర్



కొనసాగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు

**ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట:** జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నాలుగు కీలకమైన రిజర్వాయర్లను జిల్లాలో నిర్మించ తలపెట్టడం, ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఈ జిల్లా వాసులు కావడం, భూసేకరణలో కొన్ని సమస్యలు రావడంతో ప్రజాభిప్రాయ సేకరణపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో 106 మంది తమ అభిప్రాయాలను వెల్లడించడం, ఇందులో ప్రాజెక్టులకు మెజార్టీ ప్రజల మద్దతు ఉండడంతో ప్రభుత్వ, అధికార వర్గాల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

### అభిప్రాయాల్లో సిద్దిపేట జిల్లా టాప్

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్రంలోని 15 జిల్లాల్లో వివిధ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణం జరుగుతున్నది. ఈ క్రమంలో ప్రాజెక్టుతో పర్యావరణానికి ఏర్పడే ముప్పు, ఇతర అంశాల గురించి అన్ని జిల్లాల్లోనూ ప్రజాభిప్రాయాలు సేకరించారు. అయితే ఏ జిల్లాలో లేని విధంగా ఇక్కడ స్పందన కానరావడంతో అధికార యంత్రాంగంలోనూ, సర్కారు వర్గాల్లోనూ హర్షం వ్యక్తమవుతున్నది. అభిప్రాయాలను పరిశీలిస్తే కరీంనగర్‌లో 23, మేడ్చల్‌లో 41, యాదాద్రి భువనగిరిలో 96, నిజామాబాద్‌లో 47, కామారెడ్డిలో 75, నల్లగొండలో 45, సంగారెడ్డిలో 43, పెద్దపల్లిలో 29, జగిత్యాలలో 35, నిర్మల్‌లో 45, మెదక్‌లో 69, జయశంకర్ భూపాలపల్లిలో 64, మంచిర్యాలలో 44, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 70, సిద్దిపేట జిల్లాలో అత్యధికంగా 106 మంది తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఈ కార్యక్రమ ఆద్యంతం అన్ని వర్గాలకు అభిప్రాయాలను వెల్లడించే అవకాశాన్ని కల్పించారు. ఒకానొక దశలో భూ నిర్వాసితుల నుంచి నిరసనలపర్వం మొదలైనప్పటికీ ప్రశాంతంగా కార్యక్రమాన్ని ముగించారు.

### పర్యావరణంపై నివేదిక


రిజర్వాయర్ల నిర్మాణాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లే విషయంపై కాలుష్య నియంత్రణశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన నివేదికను కలెక్టర్ వెంకట్రామారెడ్డి ప్రభుత్వానికి అందజేశారు. చిన్నకోడూరు మండలంలో అనంతగిరి రిజర్వాయర్‌ను 3.5 టీఎంసీలు, ఇదే మండలంలో రంగనాయకసాగర్ రిజర్వాయర్‌ను 3 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. వీటికి సంబంధించిన భూసేకరణ కూడా దాదాపు పూర్తయ్యింది. ఇక తొగుట మండలంలో 50 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించ తలపెట్టిన కొమురవెల్లి మల్లన్న సాగర్‌పై వేములఘాట్‌కు చెందిన పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే తమ గ్రామంలోనే ప్రజాభిప్రాయసేకరణ చేయాలని, పర్యావరణాన్ని పరిశీలించాలని సూచించారు. తమ పరిహారాన్ని కూడా పెంచాలని డిమాండ్ చేశారు. ఇక 15 టీఎంసీలతో ములుగు మండలంలో నిర్మించే కొండపోచమ్మసాగర్‌కు సంబంధించి సానుకూల అభిప్రాయాలనే వ్యక్తపరిచారు. వివిధ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఇంజనీర్లు, రిటైర్డ్ అధికారులు కూడా తమ అనుకూల మద్దతును ప్రకటించి పర్యావరణ ముప్పు ఉండబోదని అభిప్రాయపడ్డారు. 106 మంది అభిప్రాయాలతో పాటు కార్యక్రమ నిర్వహణ తీరును పూర్తిగా వీడియో రికార్డు చేశారు.

### ఊపిరిపీల్చుకున్న అధికారులు, పోలీసులు

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న మల్లన్నసాగర్ రిజర్వాయర్ అంశం అందరి నోట్లో నానుతున్నది. ప్రాజెక్టు కట్టొద్దని ఒకవేళ కట్టినా తమకు సరైన పరిహారం చెల్లించాలని ముంపు గ్రామం వేములఘాట్‌కు చెందిన పలువురి నుంచి ప్రతిసారీ నిరసన వ్యక్తమవుతూనే ఉన్నది. ఇటీవల కేసీఆర్ సైతం ఈ గ్రామ రైతులను తన ఫాంహౌస్‌కు ఆహ్వానించి మాట్లాడినా ఫలితం లేకపోయింది. ఇప్పటికీ ఆ గ్రామంలో దీక్షలు కొనసాగిస్తున్నారు. దీనిపై పలు రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేయడం, సమావేశానికి ఆటంకాలు కలిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే అనుకున్నట్లుగానే వేములఘాట్ రైతుల నుంచి నిరసన వ్యక్తమైంది. ఈ క్రమంలో కలెక్టర్ వారికీ అభిప్రాయాలను తెలిపే అవకాశాన్ని కల్పించారు. ఇతర ముంపు గ్రామాల రైతులకు కూడా అవకాశమిచ్చారు. దీంతో కార్యక్రమానికి పెద్దగా ఆటంకాలు ఎదురుకాలేదు. పైగా మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే కార్యక్రమాన్ని మరో గంటన్నర పాటు అదనంగా నిర్వహించి 106మంది అభిప్రాయాలను సేకరించారు. సమావేశం ముగిసిన చివరలో స్వల్ప నిరసన వ్యక్తమైనప్పటికీ ఆ తర్వాత సద్దుమణిగింది. కీలకమైన ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగియడంతో ఇటు అధికార యంత్రాంగం, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

## 'బైరాన్‌పల్లి' చరిత్రను ముందు తరాలకు అందిస్తాం

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



బురుజు వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

**మద్దూరు:** నిజాంకు వ్యతిరేకంగా 13నెలల పాటు తెలంగాణ ప్రజలు చేసిన పోరాటంలో భాగంగా బైరాన్‌పల్లి వీరయోధుల ప్రాణత్యాగ ఫలితంగా విముక్తి లభించిందని, బైరాన్‌పల్లి పోరాట చరిత్రను టూరిజం శాఖద్వారా అభివృద్ధి చేసి ముందు తరాలకు అందించేందుకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని బైరాన్‌పల్లిలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరుల స్థూపం, బురుజు వద్ద మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంతో కలిసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ బర్మ రాజమల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతం అన్ని రంగాల్లో దోపిడీకి గురైందన్నారు. నిజాం రజాకార్ల నుంచి స్వేచ్ఛావాయువులు అందించేందుకు అసువులు బాసిన బైరాన్‌పల్లి వీరుల ప్రాణత్యాగం చరిత్ర పుటల్లోకి చేర్చాలన్నారు. బైరాన్‌పల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నిజాం రజాకార్లతో పోరాటం చేసి ప్రాణాలర్పించిన వీరయోధుల విగ్రహాలను హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలనే అభిప్రాయాన్నివ్యక్తం చేశారు. టూరిజంశాఖ ప్రిన్సిపాల్ బుర్ర వెంకటేశం దృష్టికి తీసుకెళ్లి 1.50 కోట్లతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం మాట్లాడుతూ బైరాన్‌పల్లి వాసుల పోరాట ఫలితంగా ప్రస్తుత తెలంగాణలోని 31 జిల్లాలలోని తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందన్నారు. నిజాం రజాకార్ల దాడిలో బైరాన్‌పల్లి గ్రామం అన్ని విధాల నష్టపోయిందన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే తెలం గాణ ప్రాంతంలో నిజాం రజాకార్ల దౌర్జన్యాల మూలం గా 13 నెలల 2 రోజులకు స్వేచ్ఛా వాయువులు లభించాయన్నారు. అంతకు ముందు అమరవీరుల స్థూపం వద్ద మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమయోధులకు శాలువలతో ఘనంగా సత్కరించారు. బురుజు వద్దకు వెళ్లేందుకు 50 గజాల స్థలాన్ని తన తండ్రి జ్ఞాపకార్థం అందించి ఇమ్మడి కృష్ణారెడ్డి అందించడంతో ప్రభుత్వం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, వైస్ ఎంపీపీ చల్లా లక్ష్మినర్సింహారెడ్డి, నాయకులు బద్దిపడిగె కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు సందిటి లక్ష్మి, అందె భూపతి, గూళ్ల ఆనందం, ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు మాజీ ఎంపీపీ మఠం భద్రయ్య, పుట్ట వెంకట్ రమణారెడ్డి, డైరెక్టర్ కనకరాజు, దండు సోమయ్య, స్వర్గం లక్ష్మయ్యతో పాటు పలువురు ఉన్నారు.

# రాజీవ్ రహదారిపై ఘోర ప్రమాదం

- ఆగిన లారీని ఢీ కొట్టిన కారు
- ఇద్దరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు





ప్రమాదంలో మృతి చెందిన రమేశ్ , అనిల్ గాయపడిన శేఖర్

**కొండపాక:** కొండపాక శివారు మల్లన్న గుట్ట సమీపంలోని రాజీవ్ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరానికి చెందిన బత్తిని శేఖర్(23) సౌదీలో ఉండి, ఆదివారం స్వగ్రామానికి తిరిగివస్తున్నాడు. శేఖర్‌ను శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆదివారం తెల్లవారుజామున గన్నేరువరానికే చెందిన కూన సంతోష్(27)కారులో తీసుకుని తండ్రి సమ్మయ్య, అన్నయ్య రమేశ్(28)లు బయలుదేరారు. వారితో సంతోష్ స్నేహితుడైన చొక్కారావుపేటకు చెందిన మహంకాళి అనిల్(28) కూడా ఉన్నాడు. అయితే కొండపాక శివారులో చేరుకున్నారు. అక్కడ ఇనుప చువ్వల లోడుతో ఆగి ఉన్న ట్రాయిలర్‌కు కారు ఢీ కొట్టి లారీ కిందకు దూసుకెళ్లింది. లారీని వెనుకనుంచి ఢీకొట్టగా కారు ముందు సీటులో కూర్చున్న అనిల్, వెనుక సీటులో కూర్చున్న రమేశ్ అక్కడికక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్ సంతోష్, శేఖర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. కారులో ఇరుక్కుపోయిన వారిని 108 అంబులెన్స్ సిబ్బంది, కుకునూర్‌పల్లి పోలీసులు, టోల్‌గేట్ సిబ్బంది బయటకు తీశారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లో సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించిన అనంతరం మృత దేహాలతోపాటు ఆసుపత్రికి తరలించారు. రమేశ్ తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. విషయం తెలుసుకున్న గన్నేరువరం గ్రామస్థులు, మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటన స్థలానికి వచ్చి విలపించారు.



ప్రమాదానికి గురైన కారు

## దారి దోపిడీ కేసులో ఆరుగురి రిమాండ్








రిమాండ్‌కు తరలించిన యువకులు



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

**రాయపోల్:** దారికాచి ఒంటరిగా వెళ్తున్న ప్రయాణికులపై దాడిచేసి దోపిడీకి పాల్పడుతున్న ముఠాను రాయపోల్ పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. మండలంలోని పెద్దఆరెపల్లి గ్రామానికి చెందిన కొడకండ్ల శ్రీకాంత్, కాశమైన మధుకుమార్, బాకి నరేశ్, చేవెళ్ల మల్లికార్జున్, గజ్వేల్ మండలం జాలిగామకు చెందిన బండి శ్రీకాంత్, వర్గల్ మండలం వేలూరుకు చెందిన పంజాల కల్యాణ్ ముఠాగా ఏర్పడ్డారు. ఈ నెల 23న లింగారెడ్డిపల్లి శివారులో రోడ్డుపై వెళ్తున్న రాయపోల్‌కు చెందిన ఓ వ్యక్తిపై దాడి చేసి 500రూపాయలను దోచుకున్నారు. తిమ్మక్‌పల్లికి చెందిన వ్యక్తిపై దాడి చేసి 800రూపాయలు దోచుకున్నారు. గజ్వేల్ మండలం పిడిచెడ్ సమీపంలో అనాజీపూర్‌కు చెందిన ఓ వ్యక్తిని అడ్డగించి 3800ల రూపాయలను లాక్కున్నారు. అయితే, శనివారం పెట్రోలింగ్ చేస్తున్న రాయపోల్ పోలీసులు వారిని గమనించారు. వారిపై అనుమానంతో ప్రశ్నించగా ఈ విషయాలు బయటపడ్డాయి. కాగా, నిందితుల నుంచి రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకొని వారిని శనివారం రాత్రి రిమాండ్‌కు తరలించినట్లు రాయపోల్ ఎస్‌ఐ నర్సింలు తెలిపారు.

## ‘పజా సంక్షేమమే సీఎం ధ్యేయం’

**సిద్దిపేట కల్చరల్:** ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ నిర్మాణం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నమనేని కిషన్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేటలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగానికి సాగునీరందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా కొండపోచమ్మ, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, అంతగిరి ప్రాజెక్టుల నిర్మాణంచేపట్టారన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి సబ్బండ వర్గాలు మద్దతునిస్తుంటే ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయని విమర్శించారు. ఇకనైనా ప్రతిపక్షాలు రాజకీయాలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని హితవుపలికారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు చీర చంద్రశేఖర్, టీఎస్ఎస్ నాయకులు శ్రీనివాసవర్మ తదితరులు పాల్గొన్నారు.

## ‘క్రీడల్లో గెలుపోటములు సహజం’

**సిద్దిపేట మున్సిపాలిటీ:** క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు స్ఫూర్తిని చాటాలని సిద్దిపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చరణ్ దాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో పట్టణ స్థాయి తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయన్నారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో కలెక్టర్ వెంకట్రామారెడ్డి మినీ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ పోటీల్లో అండర్ 14, 17 విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తైక్వాండో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ రాచకొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, 140 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుకు 1న ధర్నా

**సిద్దిపేట మున్సిపాలిటీ:** కాంట్రిబ్యూటరీ పింఛను రద్దుకు సెప్టెంబర్ 1న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రిక్కల రవీందర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన సిద్దిపేటలో మాట్లాడారు. ఆయనవెంట జనార్దన్, నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, వీరేశం, భాస్కర్, రవి, శివకుమార్ ఉన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సమావేశం

**సిద్దిపేట రూరల్:** ప్రతిభ డిగ్రీ కళాశాలలో 29న తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం సమావేశం నిర్వహించనున్నారు.

# గుండారంలో కరీంనగర్ డెయిరీ పాల కేంద్రం

- భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

**బెజ్జంకి:** మండలంలోని గుండారం గ్రామంలో నిర్మించనున్న కరీంనగర్ డెయిరీ పాల కేంద్ర భవనానికి రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్, జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గుదామోదర్‌తో కలిసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని మజీద్‌లో బోరు వేయించాలని ముస్లింలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. మైనార్టీ పిల్లల సంక్షేమానికి అన్ని వసులతో మైనార్టీ పాఠశాలలను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలోని 75 మంది లబ్ధిదారులకు కొన్ని నెలలుగా రేషన్ బియ్యం అందడంలేదని బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పౌరసరఫరాల అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయనవెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దేవ శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, డెయిరీ అధ్యక్షుడు మోహన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, నర్సింహారెడ్డి, మజీద్, రాములు, లింగారెడ్డి, రాము, రాజయ్య, తిరుపతి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులునానరు.

### అసంతృప్తి వ్యక్తం చేసిన సర్పంచ్, ఎంపీటీసీ

ఎమ్మెల్యేకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో తమ ఫోటోలు, పేర్లను చేర్చలేదని గ్రామ సర్పంచ్ కొనె నర్సయ్య, ఎంపీటీసీ గురువారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తూ కార్యక్రమానికి హాజరుకాలేదు. కానీ, ఎమ్మెల్యే రసమయి మాత్రం పనులను ప్రారంభించి వెళ్లిపోయారు.

# ప్రభుత్వంపై బురదజల్లె మాటలొద్దు

- పొన్నం ఆరోపణలపై హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్:** ప్రభుత్వంపై బురదజల్లె మాటలు మానుకోవాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ సూచించారు. ఆదివారం ఆయన హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నం ప్రభాకర్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఖండించారు. మాటలతో గారడిచేస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరికాదన్నారు. ఎంపీగా పనిచేసి, గవర్నర్‌పై ఆరోపణలు చేయడం పొన్నం విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. 80శాతం పనులు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయంటున్న పొన్నం, గోదావరి నదిపై నిర్మించే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు ప్రజాభిప్రాయ సేకరణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల పనితీరు గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. కోటి ఎకరాలకు నీరు అందించాలనే లక్ష్యంతో వారు అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే కాంగ్రెస్ భూస్థాపితం అవుతుందనే భయంతోనే టీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాల అమలులో ప్రాజెక్టుల నిర్మాణాలు టెండర్ ప్రక్రియ ద్వారానే జరుపుతున్నామన్నారు. అందులో ఏవైనా అవకతవకలు ఉంటే చూపెట్టాలని డిమాండ్‌చేశారు. మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా పొన్నం ఉన్నప్పుడు ఎరువుల కోసం రైతులు చెప్పులను లైన్‌లో పెట్టుకున్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. రైతులకు 24 గంటలు విద్యుతునిస్తున్నది టీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, టీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, అన్వర్, దండి లక్ష్మి, మ్యాక నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

## నీటిగుంతలో పడి మహిళ మృతి

**చేర్యాల:** ఇంటి ఆవరణలోని నీటి గుంతలో పడి ఓ మహిళ మృతిచెందింది. మండలంలోని కడవేరుగు గ్రామానికి చెందిన రాచకొండ లచ్చవ్వ(48) ఆదివారం తెల్లవారుజామున తమ ఇంటి ఆవరణలోని నీటి గుంతలో ప్రమాదవశాత్తు పడి మృతిచెందింది. వేకువజామున నిద్రలేచి బయటకు వెళ్తుండగా నీటి గుంతలో పడి ఉంటుందని గ్రామస్థులు అంటున్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

**జగదేవ్‌పూర్:** కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన జిల్లా భాను- లక్ష్మీ(22) దంపతులు. అయితే, ఇటీవల కుటుంబంలో తరచుగా గొడవలు జరుగుతున్నాయని మనస్తాపం చెందిన లక్ష్మీ పురుగుల మందు తాగింది. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు

**ములుగు:** రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలైన సంఘటన వంటిమామిడి రాజీవ్ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగింది. కీసర మండలం యాదరాజ్‌పల్లి గ్రామానికి చెందిన బాలయ్యను, వంటిమామిడిలో ఆయన రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న 108సిబ్బంది గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు పోలీసులు తెలిపారు.

## గుర్జకుంట వాగు సమీపంలో లారీ బోల్తా

**చేర్యాల:** మండలంలోని గుర్జకుంట-కొమురవెల్లి క్రాస్‌రోడ్డు సమీపంలో ప్రమాదవశాత్తు లారీ బోల్తాపడగా డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. సిద్దిపేట నుంచి చేర్యాలకు వస్తున్న లారీ కొమురవెల్లి క్రాసింగ్ వద్దకు రాగానే ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో లారీ క్యాబిన్ ధ్వంసంకాగా, డ్రైవర్‌కు గాయాలయ్యాయి. కాగా, లారీ బోల్తాపడిన సమీపంలోనే వడ్రంగి కార్మికుడి డబ్బా ఉండగా తృటిలో నష్టం తప్పింది.

## రైలు ఢీకొని పశువుల మృతి

**జహీరాబాద్:** రైలు ఢీకొని ఆరు పశువులు మృతి చెందిన సంఘటన జహీరాబాద్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో గ్రామానికి చెందిన సంగారెడ్డి, తిరుపతిరెడ్డి పాలేర్లు 8 పశువులను పొలాలకు తరలిస్తున్న క్రమంలో రైలు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. దీంతో నాలుగు గేదెలు, రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందగా మరో రెండు పశువులు తీవ్ర గాయాలకు గురయ్యాయి.

సినిమాలు

సిద్దిపేట

| | |
|---|---|
| బాలాజీ | అర్జున్‌రెడ్డి |
| సీతారామాంజనేయ | ఫిదా |
| శ్రీనివాస | జయ జానకి నాయక |
| వెంకటేశ్వర | నేనే రాజు నేనే మంత్రి |

దుబ్బాక

| | |
|---|---|
| శ్రీనివాస | జయ జానకి నాయక |

చేర్యాల

| | |
|---|---|
| బాలాజీ | లై |




# మండల కేంద్రానికి బీటీ రోడ్డు నిర్మించండి

• ప్రమాదకరంగా మర్రిముచ్చాల-కొమురవెల్లి రోడ్డు • కంకర, గుంతలమయమైన దారితో ప్రజలకు తప్పని ఇక్కట్లు

**చేర్యాల:** మర్రిముచ్చాల గ్రామం నుంచి మండల కేంద్రమైన కొమురవెల్లికి ఉన్న దారి కంకరతేలి గుంతలమయమవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. గౌరాయపల్లి మీదుగా మండల కేంద్రానికి ఉన్న ఈ మార్గం ద్వారా అతి తక్కువ సమయంలో నేరుగా చేరుకోవచ్చు. కానీ, రోడ్డు మరమ్మతుకు నోచుకోకపోవడంతో చేర్యాల మండలం గుర్జకుంట నుంచి 8కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి కొమురవెల్లికి చేరుతున్నారు. దీంతో గ్రామస్థులకు అదనపు ఖర్చులతోపాటు సమయం కూడా వృథా అవుతోంది. జిల్లాల పునర్విభజనతో బీటీ రోడ్డుగా మారుతుందన్న గ్రామస్థుల ఆశ నెరవేరలేదు. జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఈ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటుచేసిన కొమురవెల్లిలో చేర్చారు. కానీ, మండల కేంద్రానికున్న దారిని మాత్రం మరమ్మతుచేయడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యంవహిస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు. అంతేకాకుండా, గ్రామం నుంచి మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా లేకపోవడంతో ప్రైవేటు, సొంత వాహనాల్లో దెబ్బతిన్న ఆ రోడ్డు గుండానే రాకపోకలుసాగిస్తున్నరు మర్మిముచ్చాల గ్రామస్థులు. గౌరాయపల్లి నుంచి కొమురవెల్లి వరకు బీటీ రోడ్డు ఉన్నా సుమారు 4కిలోమీటర్ల మేర మట్టి రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే జంకుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డు బురదమయమవుతోంది. దీంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలూ ఉన్నాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రానికి బీటీ రోడ్డునే నిర్మించి, బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణ ఇక్కట్లు తీర్చాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.




కంకరతేలిన మరిముచ్చాల-కొమురవెల్లి రోడ్డు



బురదమయమైన దారి

## 'పాపన్న' ఆశయసాధనకు పాటుపడాలి

• ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్



పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్

**చేర్యాల:** బహుజనుల అభ్యున్నతి కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు పాటుపడాలని ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ అన్నారు. గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేర్యాలలో పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బూరగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కొమ్ము నర్సింగరావు, బొమ్మగాని రవిచందర్, వడ్లకొండ శ్రీనివాస్, బొలుగం రామస్వామి, టీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శివ గారి అంజయ్య, గౌడసంఘం నాయకులు నర్సింహులు, అంజయ్య, ఆంజనేయులు, కనకయ్య, చంద్రయ్య, అరుణ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణసంఘం అధ్యక్షుడిగా రాళ్లబండి





రాళ్లబండి గురుమూర్తి, కుమార్, శ్రీనివాస్

**చేర్యాల:** చేర్యాల పట్టణ విశ్వ బ్రాహ్మణ(విశ్వకర్మ) సంఘం అధ్యక్షుడిగా రాళ్లబండి గురుమూర్తి రెండోసారి కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పోలోజు కుమారస్వామి, కోశాధికారిగా కాసుల చినశ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పోలోజు వెంకటాచారి, సహాయ కార్యదర్శిగా వలబోజు శ్రీనివాస్, పి.లక్ష్మినారాయణ, గౌరవ అధ్యక్షులుగా మేర్గోజు నారాయణ, కాసుల వెంకటనర్సయ్య, సభ్యులుగా పి.సాంబయ్య, కె.మహేశ్, ఆర్.ముత్తిలింగం, ఎ.వెంకటేశ్వర్లు, పి.రామాచారి, ఎం.యాదగిరి, సలహాదారులుగా ఎం.రమేశ్‌లను ఆదివారం సంఘం మండలాధ్యక్షుడు రాళ్లబండి పరిపూర్ణం నియమించారు.

## 'ప్రాజెక్టుల నిర్మాణంతో కష్టాలు తీరుతాయి'

**సిద్దిపేట అర్బన్:** ప్రాజెక్టుల నిర్మాణంతో రైతులకు సాగు నీటి కష్టాలు తొలగిపోతాయని ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య అన్నారు. ఆదివారం సిద్దిపేట మండలం మిట్టపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు ప్రాజెక్టుల నిర్మాణానికి సుముఖత వ్యక్తం చేశారన్నారు. కావాలనే ప్రతిపక్షాలు రాద్దాంతం చేస్తున్నాయన్నారు. సమావేశంలో కిష్టారెడ్డి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'భారత్ సేనా యూత్' రక్తదాన శిబిరం

**సిద్దిపేట కల్చరల్:** భారత్ సేనా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 32వ వార్డులో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. కౌన్సిలర్ చిప్ప ప్రభాకర్, బర్ల మల్లికార్జున్, టీఆర్ఎస్ నాయకులు గుడాల శ్రీకాంత్, ధర్మవరం బ్రహ్మం, యూత్ సభ్యులు పెద్ది నరేష్, బెల్లంకొండ వెంకట్, నరేష్ త్రయం తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న చిప్ప ప్రభాకర్ తదితరులు

# మల్లుపల్లిలో రోడ్డుపై వరి నాట్లు

• సీసీ రోడ్డు నిర్మించాలని డిమాండ్

**మిరుదొడ్డి:** మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలోని మూడో వార్డులో సీసీ రోడ్డును నిర్మించాలంటూ ఆదివారం వార్డు మహిళలు రోడ్డుపై వరి నాట్లు వేశారు. చిన్న వర్షానికే రోడ్డు బురదమయంగా మారుతుందని వారన్నారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నామన్నారు. సీసీ రోడ్డును నిర్మించాలని అధికారులకు, సర్పంచుకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వార్డులో సీసీ రోడ్డును నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు.



మూడో వార్డులోని వీధిలో నాట్లు వేస్తున్న మహిళలు

# కాంగ్రెస్ చేపట్టిన ప్రాజెక్టులకే రీడిజైన్

• చేర్యాల, కొమురవెల్లి మండలాల పార్టీ నాయకులు

**చేర్యాల:** కాంగ్రెస్ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులనే టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నదని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ముస్త్యాల కిష్టయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి వకుళాభరణం నర్సయ్య పంతులు విమర్శించారు. ఆదివారం చేర్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొమ్ము రవి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రాజెక్టుల రీ-డి జైనింగ్ పేరిట ప్రజా ధనాన్ని ప్రభుత్వం దోచేస్తున్నదన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతోందని విమర్శించారు. సమావేశంలో మంచాల చిరంజీవులు, ఆది శ్రీనివాస్, ముస్త్యాల యాదగిరి, కాటం శ్రీనివాస్, అయిత శ్రీనివాస్, భూమిగారి రత్నం, నాగుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### మాటలతో కాలం వెల్లదీస్తున్న ప్రభుత్వం

**చేర్యాల:** ప్రభుత్వం బూటకపు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నదని కొమురవెల్లి మండల కాంగ్రెస్ నాయకుడు గొల్లపల్లి కిష్టయ్య అన్నారు. ఆదివారం కొమురవెల్లిలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూసర్వే పేరిట ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నదన్నారు. రైతుల భూముల లెక్కలు తేల్చేందుకు సర్వే చేపడుతున్నామని చెబుతున్న ప్రభుత్వం ముందుగా మియాపూర్, డీఎస్, రామోజీరావు భూముల సంగతి తేల్చి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. సమావేశంలో యూత్ నియోజకర్గ మాజీ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, ఎం.యాద గిరి, భాస్కర్‌రెడ్డి, ఎల్.శ్రీనివాస్, ఏ.రాజు, మహేశ్, నాగరాజు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారిగా కోయడ శ్రీనివాస్‌గౌడ్

**కొమురవెల్లి రూరల్:** బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారిగా కొమురవెల్లి మండలం గౌరాయపల్లి గ్రామానికి చెందిన కోయడ శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. ఆదివారం ఆయనకు జిల్లా అధ్యక్షుడు భిక్షపతి నియామకపత్రం అందించారు. తన ఎన్నికకు సహకిరించిన ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లన్నసాగర్‌తో బతుకుల్లో మార్పు

• శ్రీచక్ర సేవాసమితి కన్వీనర్ వెంకటనర్సింహారెడ్డి



వెంకటనర్సింహారెడ్డి

**దుబ్బాక:** కరువు కోరల నుంచి బయట పడాలంటే మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం అవసరమని శ్రీచక్ర సేవా సమితి కన్వీనర్ కోమటిరెడ్డి వెం కటనర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన దుబ్బాకలో మాట్లాడుతూ, రైతుగా ఇక్కడి కష్టాలను స్వయంగా చూసిన సీఎం కేసీఆర్ వారి బతుకులు మార్చేందుకు ప్రాజెక్టుల మహా యజ్ఞాన్ని చేపట్టారన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణం కావాలంటే ప్రాజెక్టుల నిర్మాణం ఎంతో అవసరమన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రతిపక్షాలు అడుతగలడం అభివృద్ధికి విఘాతమేనన్నారు. ప్రజల పక్షాన నిలిచి, ప్రాజెక్టులు త్వరితగతంగా పూర్తి చేయాలనే ఒత్తిడి తేచ్చేలా ప్రతిపక్షాల ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలను అడ్డుకుని మూర్ఖపు చర్యలతో ప్రజల్లో విశ్వాసం పొందలేరన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరిస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలను గ్రహించకుండా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తే, ఉన్న ఉనికి కూడా పోతుందన్నారు. సీఎం కేసీఆర్‌ను, మంత్రి హరీశ్‌రావులను విమర్శించే స్థాయి ప్రతిపక్షాలకు లేదన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా భూపాల్‌గౌడ్ నియామకం



భూపాల్‌గౌడ్

**మిరుదొడ్డి:** యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మిరుదొడ్డికి చెందిన భూపాల్‌గౌడ్‌ను పార్టీ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్‌రెడ్డి ఆదివారం నియమించారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి భూపాల్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలి

- 1న కలెక్టరేట్ ఎదుట ధర్నా
- టీపీటీఎఫ్ నాయకులు
- 28న ర్యాలీ: జాక్టో







సమావేశంలో మాట్లాడుతున్న టీపీటీఎఫ్, జాక్టో ప్రతినిధులు

**సిద్దిపేట టౌన్:** 2004 సెప్టెంబరు1 నుంచి అమలులోవున్న నూతన పింఛన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టీపీటీఎఫ్ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలన్న డిమాండ్‌తో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న కలెక్టరేట్‌ల ఎదుట ధర్నా చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగ గ్రాట్యూటీ డిత్‌క్లెమ్‌లు ఏమాత్రం రాకపోవడం దారుణమన్నారు. సెప్టెంబరు 1ని పింఛన్ విద్రోహ దినంగా పాటిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, జిల్లా నాయకులు రాఘవేందర్‌రెడ్డి, సత్యనారాయణ, జానకీ రాములు, తిరుపతి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, పాషా, రాజేందర్, అమరేందర్‌రెడ్డి, యాదగిరి, విజయేందర్‌రెడ్డి, సత్యకృష్ణ, నరేష్, శివాజి, శ్రీకాంత్, విద్యాప్రకాష్; లింగారెడ్డి, చంద్రశేఖర్, మహేందర్, అలీమొద్దీన్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ర్యాలీని విజయవంతంచేయాలి

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి సభ్యులు రామస్వామి డిమాండ్‌చేశారు. ఆదివారం జాక్టో ప్రతినిధులు విలేకరులతో మాట్లాడారు. జాక్టో ఆధ్వర్యంలో ఈ నెల 28న ఎన్జీవో భవన్ నుంచి ఉదయం 10 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రతినిధులు జైన సత్యం, రామస్వామి, నర్సింగరావు, చంద్రభాను, రంగారావు, అజీజ్, వెంకటేశ్, లింగశ్రీనివాస్, వేణు, నర్సింలు, లింగారెడ్డి, రవీందర్‌రెడ్డి, మహబూబ్ అలీ, సుదర్శన్, గోపినాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులను దోచుకుంటున్న ప్రైవేటు ఆసుపత్రులు

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

**సిద్దిపేట అర్బన్:** పరీక్షల పేరిట రోగులను ప్రైవేటు ఆస్పత్రులు నిలువు దోపిడి చేస్తున్నాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యానందించి ప్రవేటునుంచి రోగులను రక్షించాలని కోరారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేసి, అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 నుంచి సెప్టెంబరు 10 వరకు ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అందె రాజు, బోయిన సంపత్, రాజు, నవీన్, సుధాకర్ పాల్గొన్నారు.

# కట్టు కాలువ నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న శ్రీనివాస్ తదితరులు

**సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో కట్టు కాలువ నిర్మాణ పనులను సర్పంచ్ భూసాని రాజమణి ఆదివారం ప్రారంభించారు. 30 సంవత్సరాల నుంచి కాలువ నిర్మాణానికి నోచుకోలేదని, మంత్రి హరీశరావు చొరవతో 8 లక్షల వ్యయంతో కాలువ నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా సర్పంచ్ చెప్పారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు భూసాని శ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రసాద్, టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శివకుమార్, తన్నీరు నర్సింలు, రాజు, పర్శరాములు, మహిపాల్ పాల్గొన్నారు.

# శిక్షణతో ప్రతి ఒక్కరూ ఉద్యోగాన్ని సాధించాలి

- నవ సమాజ నిర్మాణ సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, రిటైర్డ్ ఏసీపీ శ్రీరాం అంజయ్య





కోచింగ్‌కు హాజరైన అభ్యర్థులు, నవ సమాజ నిర్మాణ సమితి ప్రతినిధులు

**సిద్దిపేట టౌన్:** విద్యార్థులు విద్యలో రాణించి, ఉద్యోగవంతులు కావాలని నవ సమాజ నిర్మాణ సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, రిటైర్డ్ ఏసీపీ శ్రీరాం అంజయ్య సూచించారు. పురగిరి క్షత్రీయ (పెరిక) అభ్యర్థులకు కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలు సాధించుటకు ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోచింగ్‌తో పాటు హాస్టల్ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలల పాటు ఇచ్చే కోచింగ్‌ను అభ్యర్థులు సద్వినియెగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెరిక నవ సమాజ నిర్మాణ సమితి సెంట్రల్ అధ్యక్షుడు ఎల్.ప్రభాకర్‌వర్మ, నాయకులు కంటెం రాజు, అమ్మగారి రఘునాథ్, జిల్లా అధ్యక్షుడు భూసాని శ్రీనివాస్, నాయకులు దొంగరి శ్రీనివాస్, లక్కర్సు శ్రీనివాస్, సురేశ్, వెంకటేశ్, లక్కర్సు రాజేశ్వర్, లక్కర్సు బాలయ్య, లక్కర్సు లింగం, దొంగరి శ్రీనివాస్, అమ్మగారి సూర్యప్రకాష్, లక్కర్సు సుధాకర్, పోతరాజు అంజయ్య, తిప్పని మనోహర్, అటికే వేణుగోపాల్, అల్లె రమేశ్, పోతరాజు రమేశ్, శ్రీనివాస్, లక్కర్సు సురేష్, వెంకటేశ్, కమలాకర్, అక్కర్సు విట్టలయ్య, పిన్నం కిషన్, లక్కర్సు రాజేశ్వర్, పిన్నం మల్లయ్య, అటికె శ్రీనివాస్, బాల్త అనిల్ పాల్గొన్నారు.

### నిరుపేద పెరికలకు ఆర్థిక చేయూతనిస్తాం

**సిద్దిపేట టౌన్:** పెరికల కుటుంబాల్లో ప్రతిభ కలిగిన నిరుపేదలను పెరిక నవ సమాజ నిర్మాణ సమితి ఆర్థికంగా చేయూతనిస్తున్నదని నిర్మాణ సమితి సెంట్రల్ అధ్యక్షుడు ఎల్.ప్రభాకర్‌వర్మ అన్నారు. ఆదివారం సిద్దిపేటలో పెరిక నవ నిర్మాణ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా, క్రీడా రంగాల్లో రాణించాడానికి సహకారమందిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కంటెం రాజు, అమ్మగారి రఘు మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమితి జిల్లా అధ్యక్షుడిగా భూసాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా లక్కర్సు బాలయ్య, ఉపాధ్యక్షులుగా లక్కర్సు లింగం, దొంగరి శ్రీనివాస్, అమ్మగారి సూర్యప్రకాష్, లక్కర్సు సుధాకర్, పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా బండి శ్రీకాంత్, కార్యదర్శులుగా తిప్పని మనోహర్, అటికే వేణుగోపాల్, అల్లె రమేశ్, పోతరాజు రమేశ్, శ్రీనివాస్, లక్కర్సు సురేష్, కోశాధికారిగా వెంకటేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కమలాకర్, సలహాదారులుగా అక్కర్సు విట్టలయ్య, పిన్నం కిషన్, లక్కర్సు రాజేశ్వర్, పిన్నం మల్లయ్య, అటికె శ్రీనివాస్, బాల్త అనిల్‌లను ఎన్నుకున్నారు.

# సిద్దిపేటలో రేపు 2కే రన్: పీఈటీ సంఘం

**సిద్దిపేట మున్సిపాలిటీ:** హాకీ క్రీడాకారుడు, మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఉదయం 7 గంటలకు జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తా నుంచి 2కే రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు తోట సతీష్ ఆదివారం తెలిపారు. రన్‌లో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందిస్తామన్నారు. క్రీడా, యువజన సంఘాలు, విద్యార్థులు రన్‌లో పాల్గొనాలని కోరారు. ఆయనవెంట పీఈటీల రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షురాలు పి.సుజాత, వెంకటరమణ, రాజమౌళి, వెంకటస్వామి తదితరులున్నారు.

# పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఇంద్రసేనారెడ్డి





ఇంద్రసేనారెడ్డి, నరేందర్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్:** పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్త నరెందర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా హనుమారెడ్డి, శివకుమార్, కార్యవర్గ సభ్యులుగా కె.శ్రీదేవి, అశోక్ రెడ్డి, సర్ధార్, నాగేందర్, శ్రీనివాస్, జయపాల్‌రెడ్డి, జి. మాధవి, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, రత్నాకర్, రామకృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, సులోచనలు ఎన్నికయ్యారు.

# ఎంఎస్‌ఎఫ్ డివిజన్ ఇన్‌చార్జిగా నర్సింలు

**సిద్దిపేట రూరల్:** మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) సిద్దిపేట డివిజన్ ఇన్‌చార్జిగా సుండు నర్సింలు మాదిగను నియమించినట్లు ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా తనవంతుగా పోరాడుతానని ఈ సందర్భంగా సుండు నర్సింలు తెలిపారు. కార్యక్రమంలో ముంద్రాతి కృష్ణ, మధు, ఆకాశ్, అఖిల్, ఉదయ్, మహేందర్, రజనికర్, కరుణాకర్, నర్సింలు, భిక్షపతి, ప్రసాద్, ఆనందం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజల సొమ్ము దోచుకోవడానికే ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం'

**నంగునూరు:** ప్రజల సొమ్ము దోచుకోవడానికే ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిందని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, నంగునూరు మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. నంగునూరులో ఆదివారం ఆయన మాట్లాడారు. ప్రజాభిప్రాయ సేకరణ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారన్నారు.



మాట్లాడుతున్న యాదగిరి

# వడ్డెరలకు ప్రభుత్వం పరిహారమివ్వాలి

- సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్

**చిన్నకోడూరు:** చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న రంగనాయక సాగర్ రిజర్వాయర్‌తో ఆ గ్రామ వడ్డెర కులస్తులు ఉపాధి కోల్పోతున్నారని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం చంద్లాపూర్‌లో గ్రామ వడ్డెరలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. 223, 224, 225 సర్వే నంబర్లలోని సుమారు 10 ఎకరాలు వ్యాపించి ఉన్న బండను కొట్టుకుంటూ వడ్డెరలు ఉపాధి పొందుతున్నారన్నారు. రిజర్వాయర్ నిర్మాణంతో ఆ బండ ముంపుకు గురవుతుండడంతో ఉపాధి కోల్పోతున్నారన్నారు. వడ్డెరలకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో గడ్డం దినేశ్‌గౌడ్, వడ్డెర సంఘం అధ్యక్షుడు వల్లెపు రంగయ్య, సభ్యులు కనకయ్య, తన్నీరు ధర్మరాజు, వల్లెపు పెద్ద కనకయ్య, మల్లేశం, స్వామి, రామచంద్రం, రాజు, కొమిరె మల్లేశం, వల్లెపు కనకయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



వడ్డెరలతో కలిసి బైఠాయించిన జంగిటి శ్రీనివాస్

ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి
◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9985410904, 7386571292
◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9985447079
◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985410682


హుస్నాబాద్‌లో సినిమా
వెంకటేశ్వర ఏ/సీ
నేనే రాజు నేనే మంత్రి

## 30న నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

**• ఎమ్మెల్యే సతీష్‌కుమార్**

**హుస్నాబాద్:** ఈ నెల 30వ తేదీన హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో టీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో రైతు సంఘాలు ఏర్పాటు చేయడం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**అక్కన్నపేట:** మండలంలోని కుందన్‌వాణిపల్లి, గుడాటిపల్లి, అక్కన్నపేట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ఆదివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పరామర్శించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇందులో టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

### మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో

మండలంలోని మల్లంపల్లి, గుడాటిపల్లి, అక్కన్నపేట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాసర్ల అశోక్‌బాబు, నాయకులు వాలనవీన్‌రావు, వొల్లి శ్రీనివాస్, పీరెల్లి లింగమూర్తి, ఎడబోయిన మహేందర్‌రెడ్డి, వాసు తదితరులున్నారు.

### మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఆధ్వర్యంలో

**బెజ్జంకి:** మండలంలోని కల్లెపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఇరుమల్ల అయిలయ్య, లెగ్గల అనంతవ్వ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెలుకల నర్సింహరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయ పడటంతో ఆయనను కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ద్యావనపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ కచ్చురాజయ్య, మండలాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సర్పంచ్ గుగ్గిళ్ల శ్రీనివాస్‌గౌడ్, పాకాల మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులున్నారు.

## 'గీత కార్మికుడికి ఆర్థిక సహాయం అందించాలి'

**హుస్నాబాద్ :** కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో తాటిచెట్టు పై నుంచి పడి తీవ్రమైన గాయాలైన కల్లుగీత కార్మికుడు పిల్లా కిష్టయ్య గౌడ్‌కు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కోహెడ కొంరయ్య కోరారు. ప్రమాదకరంగా ఉన్న గీత వృత్తిని తెలంగాణ ప్రభుత్వం అధునీకరించాలన్నారు.గీత వృత్తిదారులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గీత వృత్తికి బడ్జెట్‌లో రూపాయి కేటాయించకపోవడం విచారకరమన్నారు.

## జిల్లా వాలీబాల్ పోటీలకు పట్టణ విద్యార్థులు



జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**హుస్నాబాద్‌టౌన్:** సిద్దిపేటలో జరిగే జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు హుస్నాబాద్ పట్టణంలోని నవబారత్ ఇంగ్లిష్ మిడియం పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ లింగంపల్లి మల్లారెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు బీ.నితిన్, స్వామి, వర్షిత, మౌనిక, సిరి, మహాలక్ష్మి, అనూష, అఖిల, సుష్మిత, సారిక, శశిప్రీతమ్, సిద్ధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ వెంకటస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి చెట్టుకో గణపయ్య

- **చెంచల్ చెర్వుపల్లిలో 108 మట్టి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు**
- **ఒక్కో విగ్రహానికి ఒక్కో చెట్టు పేరు**
- **మొక్కల వద్ద సోమవారం నిమజ్జనం**
- **వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన త్రిరంగ పౌండేషన్**


మట్టి విగ్రహాలతో చెర్వుపల్లి పాఠశాల విద్యార్థులు

**కోహెడ:** మండలంలోని చెంచల్ చెర్వుపల్లి గ్రామంలో త్రిరంగ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 108 మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రతిష్టించారు. గ్రామ శివారులోని చెరువులో నుంచి, పశువుల కొట్టాల నుంచి ఆవు పేడను తీసుకువచ్చి ఈ రెండు మిశ్రమాలను కలిపి వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఒక్కో విగ్రహానికి ఒక్కొచెట్టు పేరు పెట్టి ఈ విగ్రహలను పాఠశాలలో ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు. ఈ మట్టి విగ్రహాలను ఇటీవల గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన కొబ్బరి మొక్కల వద్ద సోమవారం నిమజ్జనం చేయనున్నారు. దీంతో చెరువు మట్టిలో ఉండే లవణాలు, ఆవు పేడలో ఉండే సూక్ష్మ క్రిములతో అ మొక్కలు ఎదిగే అవకాశం ఉందని ఫౌండేషన్ సభ్యులు పెర్కొంటున్నారు. పర్యావరణం కోసం పాటు పడుతున్న విద్యార్థులను, ఫౌండేషన్ ప్రతినిధులను, ఉపాధ్యాయులను, గ్రామస్థులు అభినందిస్తున్నారు.

# నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా


కోహెడలో ర్యాలీని విజయవంతం చేయాలని నినాదిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**కోహెడ:** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన ర్యాలీలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జాక్టో స్టేరింగ్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉమ్మడి రాష్ట్రంలో 2004న ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించి ఉపాధ్యాయులందరు సాముహిక సెలవు పెట్టి నిరసన కార్యక్రమం చేపట్టలని కోరారు. ఈ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుండారాము, రవీందర్,రాజేందర్ ,మహమూద్, శ్రీరాం, లక్ష్మారెడ్డి, రాజమౌళి, సుధాకర్, రవీందర్, సత్యనారాయణ తదితరులున్నారు.

# పట్టణ సుందరీకరణకు గార్డెన్ల నిర్మాణం

**• నగరపంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య**

**హుస్నాబాద్ :** పట్టణ సుందరికరణలో భాగంగా పలు సర్కిళ్లలో గార్డెన్ నిర్మాణం చేయనున్నట్లు నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య తెలిపారు. ఆదివారం పట్టణంలోని పలు చోట్ల వీటి నిర్మాణాలపై చైర్మెన్ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ అధికారులు కొలతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, మల్లెచెట్టు చౌరస్తా, అనబేరి చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాగారం రోడ్డు, ఆరపల్లి చౌరస్తాల్లో గార్డెన్ సర్కిళ్ళు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావుకు విన్నవించామన్నారు. దీనికి మంత్రి సుముఖత వ్యక్తం చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ మేరకు అధికారులు వీటి నిర్మాణాలపై కొలతలు తయారు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కు చంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఏఈ వెంకటస్వామి, గూళ్ళ రాజు తదితరులున్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలే

**• ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్**

**హుస్నాబాద్‌టౌన్:** విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణ ప్రభుత్వం పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తామని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల జనార్దన్ పెర్కొన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతు విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని గతంలో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని, ఉచిత విద్యను అందిస్తామని గొప్పలు చెప్పి ఎన్నికల్లో గెలిచిన నాయకులు నేడు ఆ మాటను మరిచి పోయారని విమర్శించారు. ప్రైవేటీకరణను ప్రొత్సహిస్తూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు బోయిని సురేష్, బత్తుల శంకర్, రాకేష్ తదితరులున్నారు.

## ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా అశోక్


అశోక్

**హుస్నాబాద్ టౌన్:** దివ్యాంగులు హక్కుల జాతీయ వేదిక తెలంగాణ సోషల్ మీడియా కో ఆనేటర్‌గా భూపతి అశోక్‌ను నియమిస్తు జాతీయ కన్వీనర్ తుడుం రాజేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఉత్తర్వు కాపీలను ఆశోక్ ఆదివారం విలేకరులకు అందజేశారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర సోషల్ మిడియా కో కన్వినర్‌గా ఎంపిక చేసినందుకు జాతీయ కన్వీనర్ రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి అంజయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ మున్నాకు కృతజ్ఞతలు తెలిపారు.

## టీసీపీఎస్ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

**కోహెడ:** టీసీపీఎస్ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉపధ్యాయుడిగా పనిచేస్తున్న చేరాల తిరుపతిని నియమించినట్లు ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్టాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఎన్నిక

**బెజ్జంకి:** మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడిగా శానగొండ నర్సింహచారిని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వెగ్గలం రాము, కోశాధికారిగా వనపర్తి నర్సింహచారిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాజగోపాల్‌చారి, సూర్యప్రకాష్, కుబేర్ నిర్వహించగా ఆయా గ్రామాల విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**బెజ్జంకి:** మండలంలోని వడ్లూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహంకాళి ప్రవీన్‌కుమార్, ఉపధ్యాక్షుడిగా ర్యాగటి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా మాంకాళిస్వామి,సంయుక్త కార్యదర్శిగా అనిల్‌కుమార్, కోశాధికారిగా అనిల్‌ను ఎన్నుకున్నారు.

## మున్నూరుకాపు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**కోహెడ:** మండలంలోని శనిగరంలో మున్నూరుకాపు సంఘం గ్రామ కమిటీనె ఆదివారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు సర్పచ్ గాజె శ్రీధర్, ఎంపీటీసీ కర్ర రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆకుల చంద్రయ్య, ఉపాధ్యాక్షుడిగా మైదం బాలయ్య, నర్సయ్య, మహేందర్, అంతయ్య, కార్యవర్గ సభ్యులుగా కనుకయ్య, మనోహర్, దామోదర్, ఆగయ్య ఎన్నికయ్యారు. మహిళా అధ్యక్షురాలు చింతపూల అంజలి, యువజన అధ్యక్షుడిగా దర్శనాల వెంకన్న, రైతు అధ్యక్షుడిగా సంజీవ్‌ను ఎన్నుకున్నారు.

## 'కొప్పులపల్లి ఘటనపై చర్యలు తీసుకోవాలి'

**నర్సాపూర్:** వెల్దుర్తి మండలం కొప్పులపల్లిలో చెరువులో చేప పిల్లలు చనిపోవడానికి కారణమైన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దిగంబర్‌రావు డిమాండ్ చేశారు.

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి
◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9985400016, 9704803271
◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9985410706
◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985411311

**గజ్వేల్‌లో సినిమాలు**

| | |
|---|---|
| సంతోష్ | ఫిదా |
| యాదగిరి | నేనే రాజు నేనే మంత్రి |
| **తూప్రాన్** | |
| వెంకటేశ్వర | జయ జానకి నాయక |



సర్పంచ్ మోహన్‌రావును పరామర్శిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

## సర్పంచ్‌ను పరామర్శించిన నేతలు

**రాయపోల్:** దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామ సర్పంచ్ మోహన్‌రావు తల్లి గంగమ్మ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి, మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి, పీసీసీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్‌రెడ్డి మోహన్‌రావును ఆదివారం వేర్వేరుగా పరామర్శించారు. ఆయా నాయకుల వెంట రణం శ్రీనివాస్‌గౌడ్, కర్నాల శ్రీనివాస్‌రావు, దశరథ్‌రెడ్డి తదితరులున్నారు.

## ముదిరాజ్ సంఘం మర్కుక్ మండలాధ్యక్షుడిగా మ్యాకల కనకయ్య



నియామకపత్రాన్ని అందజేస్తున్న పిట్ల సత్యనారాయణ

**వర్గల్/మర్కుక్:** మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా మ్యాకల కనకయ్య ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా లింగ సత్యనారయణ, ప్రధాన కార్యదర్శిగా కనకయ్య, సంయుక్త కార్యదర్శిగా గుర్రాల సత్యనారాయణ, కోశాధికారిగా తిప్పనబోయిన శ్రీనివాస్, సభ్యులుగా గుర్రాల నర్సింలు, గడీల రామచంద్రం, లోకుల నర్సింలు, గణేశ్, మల్లేశం ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని జిల్లా ముదిరాజ్ సంఘం నాయకుడు పిట్ల సత్యనారాయణ అభినందించి నియామకపత్రం అందజేశారు.

## తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం మండలాధ్యక్షుడిగా అంజనేయులు



ఆంజనేయులుకు నియామకపత్రాన్ని అందజేస్తున్న యశ్వంత్

**వర్గల్:** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం వర్గల్ మండలాధ్యక్షుడిగా ఆంజనేయులు ఏకగ్రీవంగా నియామకయ్యారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ ఆధ్వర్యంలో ఆదివారం వర్గల్‌లో నిర్వహించిన సమావేశంలో వీరిని నియమించారు. కాగా ఉపాధ్యక్షుడిగా సురేందర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీగా స్వామి, కోశాధికారిగా లక్ష్మీనర్సయ్య, సభ్యులుగా మహేశ్, ప్రవీణ్, భూషణం నియమితులయ్యారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సంతోష్, రాజశేఖర్‌రెడ్డి, యాకుబ్, కనకచారి, నవీన్, సత్యం, కృష్ణారెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## '2కే రన్‌ను విజయవంతం చేయండి'

**గజ్వేల్:** 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పట్టణంలో నిర్వహించనున్న 2కే రన్‌ను విజయవంతం చేయాలని గజ్వేల్ సీఐ సతీష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 29న పట్టణంలోని వివేకానంద విగ్రహం నుంచి ప్రజ్ఞాపూర్‌లోని ఐడీబీఐ బ్యాంక్ వరకు 2కే రన్‌ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనన్నారు. రన్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఆయనవెంట ఎస్ఐ కమలాకర్, పీడీ ఎలియాస్‌రావు, సేవా వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు దేశబోయిన నర్సింలు తదితరులున్నారు.

# పత్తి చేనుకు పేను బంక

- రసం పీల్చే పురుగులు, తామర పురుగుల ఉధృతి
- ఆందోళనలో రైతన్నలు
- సూచనలు ఇవ్వాలని విన్నపం

**గజ్వేల్:** వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో పత్తి పైరుపై పేనుబంక ఆశించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేలాది ఎకరాల్లో గజ్వేల్‌లో, ములుగు, వర్గల్, కొండపాక, మర్కుక్, దౌల్తాబాద్, రాయపోల్, జగదేవ్‌పూర్ మండలాల్లో పత్తిని సాగు చేశారు. ఈ తొలకరిలో కురిసిన వర్షానికి పత్తి విత్తనాలు నాటిన రైతులు పత్తి పంట ఆశించిన రీతిలో పెరగడంతో మొదట్లో సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఏర్పడిన వర్షాభావం కారణంగా పూత దశకు చేరుకుంటున్న పత్తికి క్రిమీ కీటకాల దాడులు మొదలయ్యాయి. వాస్తవానికి కాపు దశలో బయటకు వచ్చే కాండం తొలిచే పురుగు పూత దశలోనే భారీగి విజృంభించడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారీ చేస్తున్నారు. అయినా పురుగుల ఉధృతి తగ్గడం లేదు. రసం పీల్చే పురుగులు, తామర పురుగులు, పేను బంక, పచ్చదోమ భారీగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

**నివారణ ఇలా..**

పత్తిని ఆశిస్తున్న రసం పీల్చే పురుగులు, తామర పురుగు, పేను బంకను నివారించడానికి లీటరు నీటిలో రెండు మి.లీ. మోనో క్రోటోఫాస్, లేదా 1.5 గ్రాముల ఎసిఫేట్‌ను పిచికారీ చేయాలి. గులాబి రంగు పురుగు కనిపించినట్లయితే వాటి సంఖ్యను గుర్తించడానికి లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. గులాబి రంగు పురుగుల ఉధృతి పెరిగిన కొద్ది లీటరు నీటికి రెండు లీటర్ల ఫినాలీఫాస్ లేదా థయోడికార్బ్ 1.5గ్రాములు లేదా క్రోటినోపాస్ రెండు మీ.లీ.లను కలిపి పిచికారీ చేయాలి. పేనుబంక అధికంగా ఉంటే క్రిబ్స్‌ను పిచికారీ చేయాలి. వీటి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.



పత్తి ఆకుపై పేనుబంక

# గణనాథుడిని దర్శించుకున్న నేతలు



వినాయకుడిని దర్శించుకుంటున్న ఆర్డీసీ చైర్మన్ నర్సారెడ్డి, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్‌లోని అద్వైత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని పలువురు నేతలు దర్శించుకుని పూజలు నిర్వహించారు. రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ నర్సారెడ్డి, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాంచంద్రం, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, భూమయ్యయాదవ్ తదితరులు పాలొన్నారు.

## మైస నాంపల్లి కుటుంబానికి అండగా ఉంటాం

**గజ్వేల్:** మైస నాంపల్లి కుటుంబానికి అండగా ఉంటామని గజ్వేల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఘంటా శంకరయ్య భరోసానిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం నాంపల్లి సంతాపసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత జాతి అభివృద్ధి కోసం కృషిచేసిన వ్యక్తి నాంపల్లి అని కొనియాడారు. ఆయన మన మధ్య లేకపోవడం తీరని లోటన్నారు. ఆయన కుటుంబీకులకు రూ.25వేల నగదు అందజేశారు. ఆయనవెంట నాయకులు అటుకురి రాములు, మన్నె కృష్ణ, ఎల్లయ్య, మల్లేశం, పొన్నాల కుమార్, తుమ్మ శ్రీనివాస్, ఆశయ్య, తుమ్మ కనకయ్య, కిరణ్‌కుమార్, చేబర్తి యాదగిరి, చందు, మహేశ్, యాదగిరి తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి

- నాచారం ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి

**జగదేవ్‌పూర్:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాచారం లక్ష్మీనర్సింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టాల యాదగిరి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని తిమ్మాపూర్‌లో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నవ్యసుమన్, గజ్వేల్ సీఐ సతీశ్, జగదేవ్‌పూర్ ఎస్ఐ వీరన్న, నవయువ సేన ప్రతినిధులు రాజయ్య, మహేశ్, మహేందర్, కనకయ్య, కుమార్, మహేందర్, స్వామి, నాగరాజు పాల్గొన్నారు.

## 'పర్యావరణాన్ని కాపాడాలి'

**కొండపాక:** ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తే పర్యావరణాన్ని కాపాడిన వారవుతారని తహసీల్దార్ ఆరీఫా అన్నారు. కొండపాక మండలం కుకునూర్‌పల్లిలో ఆదివారం సర్పంచ్ అయిలంయాదవ్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కొల సద్గుణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 'విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి'

**కొండపాక:** తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి గడ్డమీది రామస్వామి డిమాండ్ చేశారు. మండలంలోని దుద్దెడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ సమయంలో ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడడం సరి కాదన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానం అవలంభిస్తున్నదని ఆరోపించారు. విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లింగం, సురేష్, పండరి శభరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'పాతపెన్షన్' పునరుద్ధరించే వరకు పోరాటం ఆగదు'

**గజ్వేల్:** పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాడుతామని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏడెల్లి రాంచంద్రం తెలిపారు. పట్టణంలోని జోన్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగులు చేపట్టనున్న సాముహిక సెలవుకు మద్దతుగా సోమవారం సిద్దిపేటలోని ఎన్జీవో భవనం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీగా సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఆయనవెంట జిల్లా అధ్యక్ష్యుడు రామస్వామి, ప్రధాన కార్యదర్శి రాజులు, నాయకులు జలంధర్, సౌజర్య, భూమయ్య, నర్సింహారావు, శ్రీనివాస్ తదితరులున్నారు.

## 'ప్రతిపక్షాలు సహకరించాలి'

**ములుగు:** అభివృద్ధి, సంక్షేమానికి ప్రతిపక్షాలు సహకరించాలని టీఆర్ఎస్ ములుగు మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ కోరారు. కొత్తూర్ గ్రామంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేక అడ్డుపడుతున్నారన్నారు. అభివృద్ధి పనులకు సహకరిస్తే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సమానంగా అభివృద్ధి చెందే అవకాశముంటుందన్నారు. రైతులు పాడి పంటలతో సుఖంగా ఉండాలనే సంకల్పంతో ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి అడ్డు తగలడం సరికాదన్నారు. ఆయనవెంట నాయకులు జోగని రవి, జనార్ధన్‌గౌడ్, శేఖర్‌గౌడ్, సత్యం, స్వామియాదవ్ తదితరులున్నారు.

## చౌదరిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**వర్గల్:** వర్గల్ మండలం చౌదరిపల్లిలో ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్, హైదరాబాద్ సన్‌షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్థుల నుంచి అనూహ్య స్పందన లభించింది. శిబిరానికి వచ్చిన వారికి వైద్యులు, సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ గజ్వేల్ సెంట్రల్ అధ్యక్షుడు రమణ, ప్రధాన కార్యదర్శి సత్యనారయణ, సభ్యులు పురుషోత్తం, విద్యాకుమార్, బాల్‌రెడ్డి, రామలింగేశ్వర్‌రావు, మల్లేశం, శ్రీనివాస్, హరిశంకర్ పాల్గొన్నారు.

# పెద్దాపూర్‌కు.. దారేది?

- ఫ్లైఓవర్ నిర్మించారు.. రోడ్డు మరిచారు
- అసంపూర్తిగా సర్వీస్‌రోడ్డు
- చెరువును తలపిస్తున్న బాట
- ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు



పెద్దాపూర్ గ్రామంలోకి వెళ్లే సర్వీసు రోడ్డు గుంతల్లో నిలిచిన నీరు

**సదాశివపేట రూరల్ :** సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామ ప్రజలకు 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు శాపంగా మారాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి చౌరస్తా నుంచి మహారాష్ట్రలోని షోలాపూర్ వరకు 65వ నంబర్ జాతీయ రహదారిని నాలుగు లైన్‌ల రోడ్డుగా తీర్చిదిద్దే పనులు చేపట్టిన పేరొందిన ఓ సంస్థ నిర్లక్ష్యం కారణంగా పెద్దాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఫలితంగా గ్రామంలోకి రాకపోకలు సాగించేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సదరు సంస్థ పెద్దాపూర్ వద్ద ఓ భారీ ఫ్లైఓవర్‌ను నిర్మించింది. నిబంధనల మేరకు ఆ సంస్థ పెద్దాపూర్‌కు వెళ్లేందుకు కొత్తగా సర్వీస్ రోడ్డును నిర్మించాలి.

### రోడ్డు నిర్మాణానికి అడ్డుగా మారిన శ్మశాన వాటిక

పెద్దాపూర్ గ్రామాన్ని ఆనుకుని జాతీయ రహదారి పక్కనే ఓ వర్గానికి చెందిన శ్మశాన వాటిక ఉంది. దాంతో ఆ వర్గానికి చెందిన కొందరు శ్మశాన వాటికను తొలగించ వద్దంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సదరు సంస్థ సర్వీస్‌రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేసింది. స్థానికులు ఇబ్బందులుపడాల్సి వస్తోంది.

### చెరువును తలపిస్తున్న రోడ్డు

రెండేళ్లుగా సాగుతున్న 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనుల వల్ల పెద్దాపూర్ ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణణాతీతంగా మారాయి. ముఖ్యంగా గ్రామం మీదుగా నిర్మించిన ఫ్లైఓవర్ పక్కన సర్వీస్‌రోడ్డు నిర్మించకపోవడంతో నిత్యం గ్రామ ప్రజలు, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ధ్వంసమై ఉన్న పాత రోడ్డుపై ప్రయాణం సాగించలేక నరక యాతన అనుభవిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావండతో గోతులమయమైన సర్వీస్‌రోడ్డుపై నిలిచి ఉన్న వర్షపు నీరు రోడ్డును చెరువులా మార్చేసింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి రెండేళ్లుగా అసంపూర్తిగా ఉన్న గ్రామ సర్వీస్‌రోడ్డు నిర్మాణం పనులను సకాలంలో పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని పెద్దాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.

#### ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాం

గ్రామంలోకి వెళ్లే సర్వీస్‌రోడ్డును సకాలంలో పూర్తి చేయాలని ఇది వరకే సంగారెడ్డి ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాం. ఏళ్లు గడుస్తున్నా అధికారులెవరూ స్పందించడం లేదు.

**- రాధేశ్యాంరావు, పెద్దాపూర్, సర్పంచ్**

#### నానా కష్టాలు పడుతున్నాం



గ్రామం వద్ద పూర్తిగా పాడైనా సర్వీస్ రోడ్డుపై ప్రయాణం సాగించలేక నానా కష్టాలు పడుతున్నాం. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యార్థులు చాలా దూరం నవవాల్సి వస్తోంది. త్వరలో సర్వీస్‌రోడ్డు పనులు ప్రారంభించకపోతే బీజేపీ తరపున ఉద్యమిస్తాం.

**- సత్యనారాయణగౌడ్, బీజేపీ నాయకుడు**

---

నేత్రదానంతో.. మరణించినా మరో జీవితంలో వెలుగు నింపొచ్చు. చూపులేని వారికి ఈ లోకాన్ని చూసే అవకాశాన్ని కల్పించొచ్చు. దీనిపై జనాల్లో ఎన్నో అపోహలున్నాయి. అందుకే ప్రతి ఒక్కరికీ అవగాహన ఎంతో అవసరం. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి అందరిలోనూ స్ఫూర్తి నింపుతున్నాయి. చనిపోయిన వారి కళ్లను కుటుంబీకులు దానం చేసేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. లయన్స్‌క్లబ్ సభ్యులు ఇందుకు ఎంతో కృషి చేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందరూ నేత్రదానానికి సహకరించేలా చేస్తున్నారు. ఒక మంచి పని కోసం క్లబ్ సభ్యులు చేసే కృషి నిజంగా అభినందనీయమే.



- నేత్రదానంతో మరో జన్మ
- చనిపోయినా లోకాన్నిచూసే అవకాశం
- అంధుల చీకటి జీవితాల్లో వెలుగులు నింపడానికి దోహదం
- అంధత్వ నివారణలో లయన్స్‌క్లబ్ కృషి అభినందనీయం
- కొనసాగుతున్న నేత్రదాన పక్షోత్సవాలు



నేత్రాలు సేకరిస్తున్న లయన్స్‌క్లబ్ వైద్యులు

## మరణించినా.. మరో జీవితానికి వెలుగు



**చేర్యాల :** సర్వేంద్రియానాం నయనం ప్రధానం. శరీరంలోని అన్ని అవయవాల్లో కన్నా కళ్లు ఎంతో ముఖ్యమైనవి. అలాగే నేడు అన్నిదానాల్లో కన్నా నేత్రదానం మిన్న. లోకంపోకడలతో పాటు జీవితాంతం మనకు ప్రపంచాన్ని చూపించే కళ్లను, మనం మరణించిన తరువాత శరీరంతో పాటే కాల్చకుండా, పూడ్చకుండా అంధులకు ప్రసాదిస్తే వారికి కంటిచూపు వస్తుంది. తద్వారా మనం మరణించినా మరొకరికి లోకాన్ని చూపించే భాగ్యం కలుగుతుంది. చీకటి జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్న దిశగా స్వచ్ఛందసంస్థలు నేత్రదానంపై విస్తృత ప్రచారం చేస్తున్నాయి. దీంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రేరణ పొందిన చాలామంది నేత్రదానంపై సముఖత వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ 1986 ఆగస్టు 25వ తేదీన మొట్టమొదటిసారిగా నేత్రదాన వాగ్దానం చేశారు. అప్పటి నుంచి ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గత శుక్రవారం నుంచి ప్రారంభమైన పక్షోత్సవాలు సెప్టెంబర్ 5వ తేదీవరకు కొనసాగనున్నాయి.

### అంధత్వ నివారణకు లయన్స్‌క్లబ్ ప్రత్యేక చొరవ

నేత్రదానంపై స్వచ్ఛంద సంఘాలు చూపిస్తున్న చొరవ అంతా ఇంతాకాదు. ఇందులో లయన్స్‌క్లబ్ సభ్యులు ముందున్నారు. అంధత్వ నివారణే ధ్యేయం అనే సంకల్పంతో చేర్యాల లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అందరినీ చైతన్యపరుస్తూ ముందుకు సాగుతున్నారు. ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎక్కడైనా ఎవరైనా మరణించారన్న విషయం తెలియగానే క్లబ్ ప్రతినిధులు స్పందించి నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించి మృతుల కుటుంబాలను ఒప్పించి నేత్రాలను సేకరిస్తున్నారు. వాటిని హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని ఐ ఇన్‌స్టిట్యూట్స్‌కు నిర్ణీత కాలంలో పంపిస్తున్నారు. తద్వారా అనతికాలంలోనే చేర్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 160 జతల నేత్రాలను సేకరించి ఎంతోమంది అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదింపజేశారు సభ్యులు. ఎన్నో ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

### స్వచ్ఛందంగా ముందుకు

చేర్యాల లయన్స్‌క్లబ్ ప్రతినిధుల కృషితో ప్రజలు స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకొస్తున్నారు. గతంలో నేత్రదానంపై ప్రజలు ఎన్నో అపోహలు, అనుమానాలు వ్యక్తంజేసేవారు. ఈ నేపథ్యంలో క్లబ్ సభ్యులు అందరికీ అవగాహన కల్పించారు. దీంతో స్ఫూర్తి పొందిన జనం ఇంట్లో ఎవరు చనిపోయినా నేత్రదానం చేస్తామని చెబుతున్నారు. అంధుల జీవితాల్లో వెలుగు నింపేందుకు సహకరిస్తున్నారు.

### సూచనలివే

- వ్యక్తి మరణించిన 6 గంటల్లోగా నేత్రాలు సేకరించాలి. కంటి అద్దాలు ధరించేవారు, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు, కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారి నేత్రాలను కూడా దానం చేయవచ్చు.
- ఎయిడ్స్, కామెర్లు, కుక్కకాటు, సిఫిలిస్, రక్త క్యాన్సర్, కుష్ఠు, నీటిలో మునిగడం, ఒల్లు కాలడం వల్ల మరణించిన వారి కళ్లు కార్నియాగ్రాఫ్టింగ్‌కు పనికి రావు. కానీ పరిశోధనలకు వినియోగిస్తారు.
- ఇళ్లలో, బంధువుల ఇళ్లలో గానీ మరణిస్తే ముందుగా నేత్రదాన కేంద్రానికి, అందుబాటులో ఉన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల కు సమాచారం అందించాలి. గదిలో ఫ్యాన్ ఆఫ్ చేసి మృతుడి కళ్లు మూసివుంచి కంటిరెప్పలపై తడిగుడ్డను గానీ, గుడ్డపై ఐస్ ముక్కలుగానీ ఉంచాలి.
- మృతుడి తలకింద తలగడను ఉంచాలి. నిపుణులు మృతుని వద్దకే వచ్చి 15-20నిమిషాలలో ప్రక్రియను పూర్తి చేస్తారు.

#### నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఆశిస్తున్నాం



నేత్రదానంపై చేర్యాల ప్రాంత ప్రజల్లో అవగాహన కల్పిస్తూ 160 జతల నేత్రాలను సేకరించాం. ఎన్నో వైద్యశిబిరాలు నిర్వహించాం. అపోహలు వీడిన ప్రజలు స్వచ్ఛంధంగా నేత్రదానానికి ముందుకు వస్తుండటం హర్షణీయం. కానీ ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగాలని ఆశిస్తున్నాం. ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

**- డాక్టర్ వీరబత్తిని సత్యనారాయణ, కంటి వైద్య నిపుణుడు, చేర్యాల**

#### సమాచారం అందగానే సేకరణ



ఎవరైనా మరణించారని తెలియగానే క్లబ్ సభ్యులం సంఘన స్థలాకిఇ చేరుకుని నేత్రాలు సేకరిస్తున్నాం. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అంధత్వ నివారణకు పాటుపడుతున్నాం. నేత్రదానం చేసేందుకు స్వచ్ఛంధంగా ముందుకురావాలి.

**- పుర్మ వెంకట్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చేర్యాల**

---

## వాహనదారులూ.. ఇలా చేస్తే మంచిది



- పది సూత్రాలు పాటిస్తే చాలు.. పలు ప్రయోజనాలు
- డ్రైవింగ్‌లో జాగ్రత్తలు వహిస్తే ప్రమాదాలనూ నివారించొచ్చు

**కంది :** వాహనదారుల ప్రయోజనార్థం పది సూత్రాలు ఉన్నాయి. వాటిని పాటిస్తే అనేక సమస్యలను అధిగమించవచ్చు. డ్రైవింగ్‌లో చిన్న చిన్న మార్పుల ద్వారా చాలా ప్రయోజనాలు చేకూరుతాయి. నియమ నిబంధనలతో వాహనాలను నడిపితే ఇంధన పొదుపు రక్షణ ఉంటుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో పర్యావరణానికి కూడా మేలు చేసిన వాళ్లమవుతాం. కాలుష్యం పెరిగితే వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాముకన్నందన సాధ్యమైనంత మేరకు క్నొన సూచనలు పాటిస్తే కాలుష్యాన్ని తరిమికొట్టవచ్చు. రవాణా శాఖాధికారులు చెబుతున్న ఆ పది సూత్రాలు ఏమిటో మీరూ చదివి వాటిని పాటించండి.

- వాహనం నడిపే సమయంలో అకస్మాత్తుగా బ్రేక్ వేయడం, అదే ఊపులో స్టార్ట్ చేయడం మానుకోవాలి.
- ముందు వెళ్తున్న వాహనాలకు మీ వాహనానికి సాధ్యమైనంత దూరం పాటించాలి. వేగం నిలకడగా ఉండేలాగా చూసుకోవాలి.
- గేర్లను 2000 నుంచి 2500 ఆర్‌పీఎంలోనే మార్చాలి. ఇంజన్ స్పీడును సాధ్యమైనంత తక్కువగా ఉండేలా చూడాలి.
- టైర్లలో గాలి సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. తక్కువ గాలి ఉన్న టైర్లతో వాహానాన్ని నడిపితే ఇంధన వినియోగం పెరుగుతుంది. తక్కువ గాలి కలిగిన టైర్లకు రోడ్‌పై గ్రిప్ తక్కువగా ఉండి వాహనం ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుంది.
- వాహనం స్పీడుగా వెళ్లినప్పుడు విండోస్ క్లోజ్ చేయాలి. తెరిచి ఉంచితే ఇంధనం ఎక్కువగా ఖర్చు అవుతుంది.
- వాహనం ఇంజన్‌కు ఎయిర్ కండీషన్ ఉండేలా చూసుకోవాలి. చాలా పట్టణాలు, నగరాల్లో భారీ ట్రాఫిక్ ఉన్నందున ఇంజన్ ఎక్కువ వేడి కాకుండా చూసుకోవాలి.
- రైల్వే క్రాసింగ్, ట్రాఫిక్ జాం, సిగ్నల్స్‌ల వద్ద ఇంజన్ ఆపు చేసి ఉంచాలి.
- వాహనాలకు అదనపు హంగుల పేరిట రూఫ్ ర్యాక్స్, లగేజీ క్యారియర్స్ వంటి వాటిని జోడిస్తే రోడ్లు, వైర్లు, ఇంధనం, వాహనం ఇంజన్‌తోపాటు ప్రయాణించే వారికి నష్టం కలుగుతుంది.
- ఎలక్ట్రానిక్ వస్తువులను సాధ్యమైనంత తక్కువగా ఉపయోగించాలి. దీనివల్ల బ్యాటరీతో పాటు ఇంధనం ఆదా అవుతుంది.
- వాహనంలో పరిమితికి మించి బరువు వేయరాదు. వేస్తే డీజిల్/పెట్రోల్ ఎక్కువ ఖర్చు అవడమే కాకుండా పొగ ఎక్కువగా వచ్చి కాలుష్యాన్ని వెదజల్లుతుంది.

---

## అక్రమార్కులకు అడ్డుకట్ట

- అటవీ రక్షణకు కందకాలు తవ్వకం పూర్తి
- గుంతలతో పాటు మట్టిగడ్డపై ప్రత్యేకంగా మొక్కల పెంపకం
- నర్సాపూర్ అటవీ రేంజ్ పరిధిలో 27 కి.మీలకు 25 కి.మీ పూర్తయిన పనులు
- అటవీసంపద కొల్లగొట్టే వారికి చెక్‌పెట్టే యత్నం

**నర్సాపూర్:** అటవీ ప్రాంత రక్షణకు అటవీ శాఖ చేపట్టిన ప్రత్యేక చర్యల వల్ల మంచి ఫలితాలు ఇస్తాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు అటవీ ప్రాంత రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అన్యాక్రాంతం చేయడంతో పాటు అటవీ ప్రాంతంలో విలువైన కలప, రాళ్లు, ఇసుక, ఇతర ప్రకృతి సంపదను అక్రమార్కులు కొల్లగొడుతూ వచ్చారు. దీంతో గతంలో నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న పచ్చదనం రోజురోజుకు తగ్గుతూ వచ్చింది. నర్సాపూర్ ప్రస్తుత రేంజ్ పరిధిలో రెండు వేల హెక్టార్ల మేర అటవీ ప్రాంతం కల్గి ఉంది. దీని పరిధిలో ప్రధాన రోడ్లకు పక్కన కందకాలు తవ్వడానికి అటవీ శాఖ నిర్ణయించింది. నర్సాపూర్ రేంజ్ పరిధిలో 27కిలో మీటర్ల మేర కందకాలు తవ్వాల్సి ఉండగా, ఇప్పటికే 25 కిలో మీటర్లు పూర్తి చేయగా, ఇంకా రెండు కిలో మీటర్ల మేర తీయాల్సి ఉంది. కందకాలు తవ్వడం వల్ల ప్రధాన రోడ్డు సమీపంలో అటవీ ప్రాంతాన్ని ఆనుకుని పెద్ద లోతైన కాలువ తీయడంతో పాటు కాలువలోని మట్టిని రోడ్డు వైపు ఎత్తుగా పోస్తున్నారు. దీనివల్ల అటవీప్రాంతంలోకి ఏ చిన్న వాహనం కూడా వెళ్లడానికి వీలులేకుండా ఉంటుంది. పైగా ఆ మట్టిగడ్డపై ప్రస్తుతం హరితహారంలో భాగంగా ప్రత్యేకంగా మొక్కలు కూడా పెరుగుతున్నాయి. ఈ మొక్కలు కూడా ముళ్లతో కూడినవి ఉండటం విశేషం. ఎవరైనా అటవీప్రాంతంలోకి వెళ్లడానికి ఏ మాత్రం వీలు లేకుండా ఈ కందకాలు దోహదపడనున్నాయి. పైగా లోతైనా కందకం తీయడం వల్ల వర్షాకాలం వర్షం నీరు అందులో నిల్వ ఉండి అటవీ ప్రాంతంలోని చెట్లకు ఎంతో దోహదపడే అవకాశముంది. ఇన్నాళ్లు అటవీప్రాంతం నుంచి అక్రమంగా కలపతో పాటు ఇసుక, ఇతర ప్రకృతి సంపదను కొల్లగొట్టిన అక్రమార్కులకు ఇక చెక్ పెట్టినట్లైందని చెప్పవచ్చు. రేంజ్ పరిధిలో తీసిన కందకం పక్కకు ఉన్న మట్టి గడ్డపై కానుగ, గచ్చకాయ, బాంబో, అల్లనేరెడు తదితర మొక్కలను ఇప్పటికే నాటారు. అవి పెద్దగా అయితే ఆ మట్టిగడ్డను దాటి అటవీ ప్రాంతంలోకి వెళ్లడాకిఇ ఏ మాత్రం అనువుగా ఉండే అవకాశం ఉండదని చెప్పవచ్చు. ఏదిఏమైనా ఇన్నాళ్లకు అటవీ సంపద రక్షణకు అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం అభినందనీయమని చెప్పవచ్చు. అయితే నాటిని మొక్కలతో పాటు తీసిన కందకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటిని కాపాడాల్సిన బాధ్యత స్థానిక అటవీశాఖ అధికారులపై ఉంది. లేకుంటే అక్రమార్కులు కందకాలు తొలగించడానికి కూడా ప్రయత్నాలు చేసే అవకాశముంది.

#### అటవీ సంపద రక్షణకు ప్రత్యేక చర్యలు



నర్సాపూర్ రేంజ్ పరిధిలో అటవీసంపద రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. అందులో భాగంగా రేంజ్ పరిధిలో కందకాల తవ్వకం చివరి దశకు వచ్చింది. కందకాలపై ప్రత్యేకంగా హరితహారంలో భాగంగా ప్రత్యేకమైన మొక్కలు కూడా ఏర్పాటు చేసి అటవీ ప్రాంతంలోకి ప్రకృతి సంపద కొల్లగొట్టడానికి వెళ్లే వీలు లేకుండా చేస్తున్నాం. ప్రజలు అటవీసంపద రక్షణకు సహకరించాలి.

**- రాఘవేంద్రరావు, ఎఫ్ఆర్‌వో**



నర్సాపూర్-హైదరాబాద్ ప్రధాన రోడ్డు పక్కన తీసిన కందకం

## టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

## సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

## ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

# అద్దాల మయసభ

**అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!**





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోషపడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

## నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

## చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


## బొమ్మ గీయండి



## దారి కనుక్కోండి



## రంగులు వేయండి



## జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

## జంతర్‌మంతర్

1. మెకువల ▶ ..................
2. వియోనిగం ▶ ..................
3. భాతంసుప్ర ▶ ..................
4. చాపంయతి ▶ ..................

## చుక్కలు కలపండి



# సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల




మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా ఎ/సి - చింతల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

## సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

**అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును**

## భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
హైటెక్ ఎ/సి - మాదాపూర్

జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహుదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం

కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP.,

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

## సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
విజయలక్ష్మి మల్టీప్లెక్స్ ఎ/సి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ఫోరం మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - పంజాగుట్ట
ఇన్ ఆర్బిట్‌మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - మాదాపూర్
బిగ్‌సినిమాస్ మల్టీప్లెక్స్ ఎ/సి - అమీర్‌పేట్
జి.వి.కె. మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్
మరియు మీ అభిమాన థియేటర్లలో CONTACT: 9154578901

## సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల




| | |
|---|---|
| PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ | ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ |
| PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ |
| PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ |
| PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి |
| PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ |
| INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్ | ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా |
| INOX ఎం.పి మాల్ - కాచిగూడ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| Cinemax AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ | Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్ |
| Cinemax SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్ | MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి | ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్ |
| Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి | ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ |
| Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ |
| TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ | SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ |
| Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి | ఎస్2 సినిమాస్ - వరంగల్ |
| మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో |

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

## విజయవంతమైన 3వ వారం




**సంధ్య** 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

| | | |
|---|---|---|
| PVR FROUM MALL - 2.00PM | ASIAN CINE SQUARE - 10.40, 1.40,7.25PM | T 11.15,6.15 |
| INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM | Cine Planet - 1.20 | ASIAN - 10.40, 4.30,10.25PM |
| ASIAN GPR MULTIPLEX - 4.40PM | MULTIPLEX BVK - 10.15PM | SVC - 4.30,10.25 |
| ASIAN - 1.40,7.30 | GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM | S2 - 12.10, 3.15,6.25,9.40 |
| ASIAN RADHIKA - 7.40PM | | |

శ్రీరాములు - మూసాపేట 2.30,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

**వరంగల్**
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

**ఖమ్మం**
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

**కరీంనగర్**
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట

శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

**నిజామాబాద్**
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

**మహబూబ్‌నగర్**
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

**నల్గొండ**
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్

వెంకటేశ్వర - దేవరకొండ

**ఆదిలాబాద్**
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

**మెదక్**
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

**రంగారెడ్డి**
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

**రాయచూర్**
చంద్రహాస్ - గంగావతి

## విజయవంతమైన 3వ వారం




# శాంతి
70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00


అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.00,2.00,6.00,9.00

| | |
|---|---|
| CINEPRIDE - మూసాపేట్ 2.40,9.00 | Cinépolis కూకట్‌పల్లి - 7.40PM |
| ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 1.40,10.25 | Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM |
| ASIAN అత్తాపూర్ 1.15,10.20 | Cinépolis అత్తాపూర్ - 4.30PM |
| ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM | TIVOLI - 1.20,7.00,10.15 |
| ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.50,4.40,7.25 | Cine Planet కొంపల్లి 1.10,7.25PM |
| PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15 | దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM |
| PVR మాదాపూర్ - 10.40PM | T ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15 |
| PVR పంజాగుట్ట - 4.00PM | MULTIPLEX BVK ఎల్.బినగర్ - 4.15PM |
| PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM | ASIAN హన్మకొండ 7.40, 10.40 |
| INOX బంజారాహిల్స్ - 7.05PM | GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM |
| INOX కాచిగూడ - 2.05PM | S2 - వరంగల్ 12.10,3.35,6.45PM |
| Cinemax AMEERPET అమీర్‌పేట్ - 1.40PM | SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM |

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన YOUTHFUL ENTERTAINER

# SUPER HIT... నేడే చూడండి




## శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00
6.45,10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM
PVR INORBIT MALL 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR CENTRAL MALL పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR FROUM MALL 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50

AMEERPET అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
SHAMEERPET శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis KUKATPALLY 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis ATTAPUR 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI SECUNDERABAD 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30
ASIAN CINEPRIDE మూసాపేట్ - 2.15,6.00,9.45
ASIAN 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
BVK MULTIPLEX L.B.NAGAR ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INDRA CINEMAS రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 రామకృష్ణ 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మీ 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర

సితార ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్

శ్రీరామ - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారధి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా

రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్

సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి

మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మీ 70 ఎ/సి - మర్రిపెడ

కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్
KFC




PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
BIG Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis ఎ/సి - 1.30,10.20
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

# దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

| | | | |
|---|---|---|---|
| జెమిని కాంప్లెక్స్- వరంగల్ | కృష్ణప్రియ ఎ/సి - కోదాడ | రంగా 70 ఎ/సి - వనపర్తి | మురళీ డీలక్స్ - జమ్మికుంట |
| సుందర్ మ్యాక్స్ - ఖమ్మం | సీతారామా - మణుగూరు | భవాని 70 ఎ/సి - పరిగి | దేవి 70 ఎ/సి - జడ్చర్ల |
| సాయికృష్ణ - కరీంనగర్ | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం | కెజిఆర్ ఎ/సి భువనగిరి | మహేశ్వరి - నారాయణ్‌పేట్ |
| శ్రీనివాస - మహబూబ్‌నగర్ | అలంకార్ - సూర్యాపేట | విమల్ ఎ/సి - సిరిసిల్ల | కళాంజలి ఎ/సి - ఇల్లందు |
| శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్ | వెంకటేశ్వర - నల్గొండ | | |

భానుమతి భానుమతి భానుమతీ...
నిన్ను చూసి పోయినాదే ఉన్నమతి
విజయవంతమైన 6వ వారం




# అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి
BIG Cinemas AMEERPET - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి




# సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
BIG Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
BIG Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC మహాలక్ష్మీ 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహుదూర్‌పుర 11.00,2.00

| | | |
|---|---|---|
| కిషోర్ ఎ/సి - సూర్యాపేట్ | రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల | పద్మనాభ - రాయచూర్ |
| కిన్నెరసాని - ఖమ్మం | వెంకటేశ్వర - తొర్రూర్ | శివే 70 ఎ/సి - గంగావతి |
| సాయికృష్ణ ఎ/సి - కోదాడ | సినీమ్యాక్స్ - జహీరాబాద్ | కూడలిసంఘమేశ్వర - సింధనూర్ |
| శాంతి ఎ/సి - కామారెడ్డి | శ్రీనివాస ఎ/సి - తాండూర్ | అపర్ణ 70 ఎ/సి - మాన్వి |
| రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల | అశోకా - నిజామాబాద్ | శ్రీలక్ష్మీ 70 ఎ/సి - డోర్నకల్ |
| శాంతి ఎ/సి - మర్రిపెడ | రామకృష్ణ - నాగర్‌కర్నూల్ | సువర్ణ - నారాయణ్‌ఖేడ్ |
| సాయికృష్ణ ఎ/సి - పరిగి | రాజశ్రీ ఎ/సి - రాయకల్ | లక్ష్మీ - మహబూబాబాద్ |
| వెంకటేశ్వర - తిరుమలగిరి | | |




| | | |
|---|---|---|
| లక్ష్మణ్ ఎ/సి - వరంగల్ | జయశ్రీ - నర్సంపేట్ | వెంకటేశ్వర- జోగిపేట్ |
| నర్తకి ఎ/సి - ఖమ్మం | సుజన ఎ/సి - చిట్యాల | సాయిరాం - రామయంపేట్ |
| కళాంజలి - ఇల్లందు | శ్రీనివాస - పెద్దపల్లి | శ్రీనివాస - హుజూర్‌నగర్ |
| మమత - కరీంనగర్ | అంజిరెడ్డి - చౌటుప్పల్ | వెంకట్రామ - నేరేడుచర్ల |
| బాలాజీ - మహబూబ్‌నగర్ | లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి | శ్రీనివాస - కడ్తాల్ |
| వెంకటేశ్వర - కోదాడ | లక్ష్మి ఎ/సి - కోరుట్ల | కమల ఎ/సి - భైంసా |
| SVC దేవి - జనగాం | అచ్చిరెడ్డి - హాలియా | బాలాజీ ఎ/సి - చేర్యాల |




## సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

| | | |
|---|---|---|
| PRASADS 11.30,5.00,8.15 | TIVOLI 11.00,10.00PM | ASIAN - అత్తాపూర్ 1.30PM |
| PVR - మాదాపూర్ 1.00,7.25 | Cine Planet - కొంపల్లి 1.50,7.40PM | ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30 |
| PVR - బంజారాహిల్స్ 4.00PM | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM | ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00 |
| PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM | ASIAN - ఉప్పల్ 1.45,7.45 | MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30 |
| PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30 | ఇసిఐఎల్ - 2.15,9.15 | Cinetown - మియాపూర్ 2.30PM |
| ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM | INOX - బంజారహిల్స్ 2.25,7.25 | ASIAN - హన్మకొండ - 4.50PM |
| Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM | INOX ఎంపి - కాచిగూడ 4.20PM | GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM |
| Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM | ASIAN - కూకట్‌పల్లి 7.30PM | ఎస్2 సినిమాస్ - 2.05,7.35 |
| Cinépolis - అత్తాపూర్ 7.35PM | | |


| | |
|---|---|
| లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15 | జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15 |
| విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00 |
| మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15 |
| శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00 | మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00 |

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

| వరంగల్ | కరీంనగర్ | మహబూబ్‌నగర్ | |
|---|---|---|---|
| రామ్ ఎ/సి - వరంగల్ | తిరందాజ్ - కరీంనగర్ | తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్ | రంగ ఎ/సి - కోదాడ |
| అమృత - హన్మకొండ | న్యూఅశోక - గోదావరిఖని | శ్రీనివాస ఎ/సి - వనపర్తి | **ఆదిలాబాద్** |
| జయశ్రీ ఎ/సి - నర్సంపేట్ | బాలాజీ ఎ/సి - జగిత్యాల | వెంకటేశ్వర - గద్వాల్ | మహేశ్వరి - ఆదిలాబాద్ |
| **ఖమ్మం** | **నిజామాబాద్** | బాబా - నారాయణ్‌పేట్ | శ్రీనివాస - మంచిర్యాల |
| వినోద ఎ/సి - ఖమ్మం | విజయ ఎ/సి - నిజామాబాద్ | శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల | నారాయణ ఎ/సి - నిర్మల్ |
| దుర్గా ఎ/సి - కొత్తగూడెం | ప్రియా ఎ/సి - కామారెడ్డి | పరమేశ్వరి - కొత్తకోట | **మెదక్** |
| ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం | మహేశ్వరి - బాన్సువాడ | **నల్గొండ** | సీతారామ ఎ/సి- సిద్దిపేట |
| బాలాజీ ఎ/సి - సత్తుపల్లి | వెంకటేశ్వర - ఆర్మూర్ | తిరుమల ఎ/సి- నల్గొండ | రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి |
| సీతారామా - మణుగూరు | వెంకటేశ్వర - బోధన్ | శ్రీనివాస - మిర్యాలగూడ | మోహన్ -జహీరాబాద్ |
| | | తిరుమల - సూర్యాపేట్ | **రంగారెడ్డి** |
| | | వసుంధర - భువనగిరి | లక్ష్మి ఎ/సి - తాండూర్ |
| | | | భవాని ఎ/సి - పరిగి |

# RAGHUVARAN IS BACK

# నేడే చూడండి




## సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

| | |
|---|---|
| CINEPRIDE మూసాపేట్ 11.00,2.30,9.30 | SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20 |
| ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30 | Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00 |
| ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM | Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM |
| ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40 | Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM |
| ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM | TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM |
| ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM | Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40 |
| ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30 PM | ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM |
| PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15 | ASR Swapna కాటేదాన్11.00,2.00,6.00,9.00 |
| PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45 | ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM |
| PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00 | Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00 |
| PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM | MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30 |
| PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40 | ASIAN హన్మకొండ 10.25,7.40PM |
| INOX బంజారాహిల్స్ 11.00,7.40PM | GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40 |
| INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM | SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్ |
| AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30 | ఎస్2 సినిమాస్ - వరంగల్ |

| | | |
|---|---|---|
| తిరుమల - కరీంనగర్ | సాగర్ డీలక్స్ - మెదక్ | సాయిరాం - పోచంపల్లి |
| ప్రతిమ - కరీంనగర్ | సంతోష్ - రామాయంపేట | వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల |
| దుర్గ ఎ/సి - జగిత్యాల | అశోక ఎ/సి - కల్వకుర్తి | వెంకటేశ్వర - తిరుమలగిరి |
| శ్రీనివాస - గోదావరిఖని | అలంకార్ - సూర్యాపేట్ | వెంకటేశ్వర - మరిపెడ |
| ఆదిత్య ఎ/సి - ఖమ్మం | వెంకట్రామ - వరంగల్ | GLOBAL CINEMAS |
| పరమేశ్వరి - కొత్తగూడెం | సాంబవి ఎ/సి - కాజీపేట్ | |
| వేణుగోపాల్ - పాల్వంచ | సంతోష్ - రామాయంపేట్ | |

# సెప్టెంబర్ 1న

# బ్రహ్మాండమైన విడుదల




| | |
|---|---|
| PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ | మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ |
| PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ | CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ |
| PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట | ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి |
| PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి | ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ |
| Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి | ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా |
| Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | Cinetown సినీటౌన్ - మియాపూర్ |
| INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్ | MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ | ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్ |
| AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ | ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ |
| SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ | GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ |
| TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ | INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్ |
| Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి | |

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

## సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల




## అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

| | | |
|---|---|---|
| PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా |
| PVR ఎ/సి - మాదాపూర్ | Cinépolis ఎ/సి - అత్తాపూర్ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ |
| PVR ఎ/సి - బంజారాహిల్స్ | TIVOLI - సికింద్రాబాద్ | Cinetown సినీటౌన్ - మియాపూర్ |
| PVR ఎ/సి - పంజాగుట్ట | Cine Planet ఎ/సి - కొంపల్లి | MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ |
| PVR ఎ/సి - కూకట్‌పల్లి | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ | ASIAN షా షహెన్‌షా - చింతల్ |
| INOX - బంజారాహిల్స్ | ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ | ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ |
| INOX ఎ/సి - కాచిగూడ | ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ | GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ |
| AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ | CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ | SVC ప్రతీమ - కరీంనగర్ |
| SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ | ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి | ఎస్2 ఎ/సి - వరంగల్ |
| Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ | |

మరియు మీ అభిమాన థియేటర్లలో శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

# జీఎస్టీ తూ..చ్..

- నిత్యావసరాల ధరలపై కనిపించని ప్రభావం
- వ్యాపారాలన్నింటికీ విస్తరిస్తేనే పన్నుల వసూలుకు అవకాశం

**గజ్వేల్:** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విభిన్న రకాల పన్నులను రద్దుచేసి వస్తు సేవల పన్ను విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రజలు అత్యధికంగా వాడే వస్తువులన్నింటిపై 18 శాతం పన్ను పరిధిలోకి వచ్చినా ఇప్పటివరకు మార్కెట్‌లో ధరల తగ్గుదల ప్రభావం అంతగా కనిపించడం లేదు. జూలైలో జీఎస్టీని ప్రభుత్వం అమలులోకి తీసుకురాగా ఇందుకు సంబంధించిన ఆదాయ వ్యయాలన్నీ ప్రస్తుతనెలలోనే చెల్లించనున్నారు. ఈ నేపథ్యంలో జీఎస్టీ అమలు తీరుపై ప్రత్యేక కథనం

జీఎస్టీ అమలులోకి వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా వ్యాపారులు తమ క్రయవిక్రయాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం లేదు. జీఎస్టీ లైసెన్స్ తీసుకున్న వ్యాపారులు ఎప్పటికప్పుడు తమ లావాదేవీలను కంప్యూటర్ ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉన్నా ఇప్పటివరకు ఆ ప్రక్రియ చేపట్టలేదు. సిద్దిపేట జిల్లాలో దాదాపు 20 వేలకు పైగా దుకాణాలు, ఇతర త్రా లావాదేవీలు కొనసాగుతున్నాయి. వీరందరూ తప్పని సరిగా జీఎస్టీ లైసెన్స్ తీసుకుని ఆన్‌లైన్ ద్వారా వివరాలను నమోదు చేయడం, కంప్యూటర్ బిల్లింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ చాలా దుకాణాల్లో కంప్యూటర్లు లేకపోగా ఇప్పటివరకు కనీసం లైసెన్స్ నమోదుకు కూడా చర్యలు చేపట్టనందున వస్తుసేవల పన్ను అమలు అంతంతమాత్రంగానే ఉంది. నిత్యావసర, అత్యవసర, మౌళిక, వినియోగం, విలాసం తదితర కేటగిరిలుగా విభజించి నాలుగు శ్లాబ్‌ల




పన్నును అమలుచేస్తున్నారు. పన్ను లేని వస్తువులను మినహాయించి, మిగతా వాటిలోని 1207 రకాలను కేటగిరిల వారీగా 5, 12, 18, 28 శాతంగా విభజించి పన్ను వసూలు చేయాలి. కానీ రెండు నెలలు గడుస్తున్నా ఏ వస్తువుల ధరలు పెరిగాయో, ఏవి తగ్గాయో చెప్పలేని పరిస్థితి.

వ్యాపారులు లాగిన్ అయ్యి వివరాలను అప్‌లోడ్ చేసినపుడు వీరికి ఏఆర్ఎన్ నంబర్ వస్తుంది. రెండు నెలల వరకు ఈ నంబర్ ఆధారంగా లావాదేవీలను కొనసాగించవచ్చు. తరువాత శాశ్వత జీఎస్టీ నంబరును కేటాయించడం జరుగుతుంది. జిల్లా ప్రజలు వినియోగించే వాటిలో ప్రధానంగా ప్యాకింగ్‌లో లేనివే అధికంగా ఉండడంతో పన్నుల భారం అంతగా కనిపించడం లేదు.

**ఆయా వస్తువులు.. కేటగిరీలు..**

కూరగాయలు, ఆహారధాన్యాలు, విద్యా, వైద్య సేవలు, గాజులు, చేనేత వస్త్రాలు, మాంసం, చేపలు, చికెన్, బ్రైడ్, తేనే, గోధుమ, మైదా, శనగపిండి, పళ్ళు, ఉప్పు, తదితర వస్తువులపై ఎలాంటి పన్ను ఉండదు. 5 శాతం పన్ను పరిధిలోకే ప్యాకింగ్ చేసిన బియ్యం, పాలపొడి, పన్నీరు, వంటగ్యాస్, నూనెలు, మ్యాట్లు, కిరోసిన్, చక్కెర, ఔషధాలు, పిజ్జా, బ్రెడ్, టీ, కాఫీ, మసాలాలు, జీడిపప్పు, చిన్న రెస్టారెంట్లు, రూ.500 లోపు చేపలు, రూ.50 లక్షలలోపు టర్నోవర్ యంత్ర పరికరాలు, పాడిపరిశ్రమ, ట్యాక్సీ సేవలు ఉన్నాయి. 12 శాతం పన్ను పరిధిలోకి పళ్ల రసాలు, ఆయుర్వేద మందులు, జాం, జెల్లీ, డ్రైఫ్రూట్స్, సైకిళ్లు, కుట్టు మిషన్లు, ఆటవస్తువులు, సెల్‌ఫోన్లు, పాల డబ్బాలు ఉండగా, 18 శాతం పన్ను పరిధిలోకి పురుగు మందులు, ఎలక్ట్రానిక్ బొమ్మలు, కెమెరాలు, మాని టర్లు, స్పీకర్లు, హెల్మెట్లు, ఎలక్ట్రానిక్ స్టౌలు, మినరల్ వాటర్, ఐస్‌క్రీం, కేక్‌లు, స్టీల్ సామగ్రి ఉన్నాయి. 28 శాతం పన్ను పరిధిలోకి మోటార్‌సైకిళ్లు, ఆటోమోబైల్, బీడీలు, పాన్‌మసాలా, చాకెట్లు, శీతలపానియాలు, రంగులు, హెయిర్‌డై, షాంపూ, వాటర్‌హీటర్ తదితర వస్తువులున్నాయి. అయితే ఆన్‌లైన్ బిల్లింగ్ లేకపోవడంతో బిల్లింగ్‌లో తేడా ఏ మాత్రం తెలియడం లేదు. దీంతో జీఎస్టీ అమలు తూ..చ్..గానే కనిపిస్తోంది.



పూజలో పాల్గొన్న చేర్యాల సీఐ చంద్రశేఖర్ దంపతులు

## గణపయ్యకు పూజలు

- చేర్యాల సీఐ చంద్రశేఖర్ దంపతుల పూజ

**చేర్యాల టౌన్ :** గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో చేర్యాల సీఐ చంద్రశేఖర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మర్మాముల రామచంద్రమూర్తి వైదిక నిర్వహణలో పూజలు నిర్వహించారు. రాజీవ్‌నగర్‌కాలనీలో భక్తిప్రపత్తులతో గోపూజ జరిపారు.



గణేషున్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న చిన్నారులు

## గణపతి బప్పా మోరియా

**సిద్ది పేట మునిసిపాలిటీ :** వారంతా చిన్నపిల్లలే షేర్ బ్యాండ్ మాదిరి ఆడుకునే బొమ్మలతోనే మోత మోగించారు. "జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై"..'గణపతి బప్పా మోరియా' అంటూ మెడలో ఎరుగు రంగు కండువాలు వేసుకుని నృత్యం చేస్తూ తమ తల్లిదండ్రుల సమక్షంలో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. 29వ వార్డు ఇమాంబాద్ దుర్గామాత కాలనీలో చిన్నపిల్లల ఆధ్వర్యంలో నెలకొల్పిన చిన్నగణపతిని మూడు రోజుల పూజా కార్యక్రమాల అనంతరం ఆదివారం నిమజ్జనం చేశారు. లడ్డూ, పులిహోర తదితర ప్రసాదాలు పంపిణీ, చిన్నారులు నృత్యం చేస్తూ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. భగవంతుని ప్రతిరూపాలుగా భావించే చిన్న పిల్లలు 'జై... గణేషా" అంటూ చేసిన చిన్న చిన్న మాటలు కాలనీ వారిని ఆనందంలో ముంచెత్తాయి.

## వైభవంగా లక్ష తమలపాకుల అర్చన

తొగుట- రాంపూర్ మదనానంద సరస్వతి పీఠంలో ఆదివారం సామూహిక లక్ష తమలపాకుల అర్చన, శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అర్చన కార్యక్రమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. **- తొగుట**



సామూహిక లక్ష తమలపాకుల అర్చన నిర్వహిస్తున్న భక్తులు

## మల్లన్న సన్నిధిలో భక్తజన సందోహం

**చేర్యాల :** కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శనం కోసం ఆదివారం వందలాది మంది భక్తులు తరలి వచ్చారు. సంప్రదాయబద్ధంగా మల్లన్నకు బోనం నివేదించి పట్నాలు వేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మతల్లికి భక్తిప్రపత్తులతో బోనం తయారుచేసి గుట్టపైకి ఎక్కి కల్లుశాకపోసి బోనం నివేదించి ఒడి బియ్యం సమర్పించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్జిత సేవలు, ప్రసాద విక్రయం, వసతి గదులఅద్దె తదితరాల ద్వారా సుమారు రూ.2.5 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయవర్గాలు తెలిపాయి.



మల్లన్నను దర్శించుకుంటున్న భక్తులు



మాట్లాడుతున్న యాదగిరి

## టీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తోంది

- నాచగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టాల యాదగిరి

**వర్గల్ :** టీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని వర్గల్ మండల నాచగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. ఆదివారం నాచగిరి క్షేత్రం వద్ద చిందుయక్షగానం సతి తులసి గడ్డం ఎల్లయ్య బృందాన్ని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. చైర్మన్ యాదగిరి మాట్లాడుతూ కనుమరుగవుతున్న కులవృత్తులను కాపాడాలనే ఉద్దేశంతో టీఆర్ఎస్ ప్రోత్సహకాలు అందజేస్తుందన్నారు. చిందు కళాకారులకు ఆలయాలు, గ్రామాల వద్ద కార్యక్రమం నిర్వహించే అవకాశం కేసీఆర్ కల్పించి చేయూత కల్పిస్తూ జీవనోపాధిని అందించారన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పడిగే రాజు, గుడాల పద్మవతి, చంద్రారెడ్డితో పాటు కళాబృందం సబ్యులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

